KANCHARLA
# మనసులో మాట
## కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం
ఆదివారం 31 మే 2026 పేజీలు 16

## ఇళ్ళన్నారు..ఇవ్వనే లేదు

- అధికారంలోకి వచ్చి రెండేళ్ళు కావస్తోంది..
- వచ్చే ఎన్నికల ముందు ఓట్లు కోసం తూతూ మంత్రంగా ఇస్తారా??
- రాజమహేంద్రవరంలో మున్సిపల్ కార్మికులకు ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు

2



# నేటి నుంచే ఖరీఫ్‌కు సాగునీరు విడుదల




- ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దశల వారీగా సాగు, తాగు నీటి విడుదల
- జిల్లా సాగు నీటి సలహా మండలి సమావేశంలో నిర్ణయం
- రైతులు ముందస్తుగా నాట్లు వేసుకోవాలి
- మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:** తూర్పు గోదావరి జిల్లాలో ఖరీఫ్-2026 (ఫసలీ 1436) పంటలకు సాగునీరు అందించేందుకు ఆదివారం (మే 31) నుండి ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశంలో నిర్ణయించారు. కాలువల మరమ్మతుల పరిస్థితిని బట్టి దశల వారీగా నీటి విడుదల చేపట్టాలని తీర్మానించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ..మిగతా 2లో



2

## పిఠాపురంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

- కుంతీ మాధవ స్వామి కోనేరు వద్ద ప్రత్యేక పారిశుధ్య పనులు
- కమిషనర్ నామ కనకారావు ఆధ్వర్యంలో 200 మంది సిబ్బందితో విస్తృత ప్రక్షాళన



## మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- రూ.45 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- 12వ డివిజన్ అభివృద్ధికి రూ.7.48 కోట్ల భారీ ప్రణాళికలు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

2



## "సీఎం తుని పర్యటనకు భద్రతా సమీక్ష"

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర



2

## మహిళలు, చిన్నారుల రక్షణ చర్యలపై విస్తృత ప్రచారం




8

# నేటి నుంచే ఖరీఫ్‌కు సాగునీరు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

కాలువల మరమ్మతులు కొనసాగుతున్న ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించి అవసరమైన మేరకు దశల వారీగా నీటి విడుదల చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు వర్షాలపై మాత్రమే ఆధారపడకుండా ముందస్తు నాట్లు వేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వర్షా భావ పరిస్థితులపై ముందస్తు ప్రణాళిక నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించామన్నారు. అటు వంటి పరిస్థితులు ఎదురైనా రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన నీటి నిల్వలు, పంపిణీ విధానాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, ప్రధాన కాలువలు, ఉప కాలువల ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కొంతమంది ప్రజాప్రతినిధులు కాలువల మరమ్మతు పనులు పూర్తి కాని నేపథ్యంలో నీటి విడుదలను కొంత కాలం వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని సమావేశం లో సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్, ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలు పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పనులు 15 రోజుల్లో పూర్తయ్యే అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని సూచించారు.




**కాటన్ బ్యారేజీ పరిరక్షణకు భారీ నిధులు..**

సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు.. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ 175 గేట్ల మరమ్మతులు, బ్యారేజీ పరిరక్షణ చర్యల కోసం సుమారు రూ.148 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సమావేశం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపింది. తదుపరి గోదావరి పరిరక్షణకు రూ.100 కోట్ల నిధులిచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సమావేశంలో ధన్యవాదాలు తీర్మానం చేశారు. అదే విధంగా గోదావరి నది పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు రూ.100 కోట్ల నిధుల విడుదల చెయ్యడం పై సమావేశం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. గోదావరి నదీ పరిరక్షణ, పుష్కరాల దృష్ట్యా చేపట్టాల్సిన పనులు, మురుగునీటి శుద్ధి, కాలుష్య నియంత్రణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

ప్రజాప్రతినిధుల సూచనలకు ప్రాధాన్యం, సాగునీటి పనులు వేగవంతం చేయాలని సూచనలు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నేపథ్యంలో కేంద్ర జలశక్తి మిషన్ ద్వారా ప్రతిపాదిత నిధులను ఒకే విడతలో విడుదల చేయించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.

రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కాలువల మరమ్మతు పనులు వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సాగునీటి సంఘాలకు మరింత బాధ్యతలు అప్పగించాలని కోరారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాగునీటి విడుదల తేదీల నిర్ణయానికి ముందు ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్నారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి సలహా మండలి సమావేశాలను ముందస్తుగా నిర్వహించడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముసురుమిల్లి, భూపతిపాలెం, సూరంపాలెం ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# పిఠాపురంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా పిఠాపురం పట్టణ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కుంతీ మాధవ స్వామి ఆలయ కోనేరు వద్ద శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు ఆధ్వర్యంలో జరిగిన శ్రమదానంలో పురపాలక సంఘ అధికారులు, సిబ్బందితో పాటు పట్టణ జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దశాబ్దాల ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన ఈ కోనేరు పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులు క్షేత్రస్థాయిలో భాగస్వాములై చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. కుంతీ మాధవ స్వామి కోనేరు ప్రాంగణం నుండి ఉప్పాడ బస్టాండ్ వరకు గల ప్రధాన వీధులు, రహదారుల పొడవునా విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి రహదారులను శుభ్రపరిచారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యం**

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు మాట్లాడుతూ.. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములు అయితేనే పట్టణం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన శ్రీ కుంతీ మాధవ స్వామి కోనేరును ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రంగా మార్చడం ఆనందదాయకమని తెలిపారు. పట్టణ ప్రజలందరూ తమ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్య కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన అధ్యక్షురాలు చిక్కాల వరలక్ష్మి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం, ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, శానిటరీ విభాగపు సిబ్బంది, కుంతీ మాధవ స్వామి ఆలయ అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

తూర్పు గోదావరి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన అధికారులను జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవీ విరమణ చేసిన కే ఆంజనేయులు (సబ్ ఇన్‌స్పెక్టర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్), ఆర్డీ సోమేశ్వరరావు (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్), కొప్పిశెట్టి రామకృష్ణ (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉండ్రాజవరం), చిట్టిబొమ్మ వరప్రసాద్ (అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏఏఓ జిల్లా పోలీసు కార్యాలయం)లను జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ సన్మాన గ్రహీతలు పోలీసు డిపార్ట్‌మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. వారి భావి జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ (ఎస్.బి) బీ రామకృష్ణ, డీఎస్పీ (ఏ.ఆర్) టీఆర్కే రవి కుమార్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, 12వ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. నగరంలోని 12వ డివిజన్‌లోని సోమాలమ్మ ఆలయం సమీపంలో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12వ డివిజన్‌లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.1.48 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, రూ.63 లక్షల పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, మరో రూ.51 లక్షల విలువైన పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. అదే విధంగా రూ.1.24 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే రూ.3.87 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. అంతే కాకుండా మరో రూ.3.61 కోట్ల విలువైన పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని, అవి కూడా ఆమోదం పొందిన వెంటనే అమలులోకి వస్తాయని వెల్లడించారు. మొత్తంగా 12వ డివిజన్‌లో రూ.7.48 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రాబోయే గోదావరి పుష్కరాల నాటికి ఈ పనులన్నింటినీ పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. ప్రజలు కోరుకున్న చోట రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, పార్కులు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేయకుండా, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

నగరాన్ని ఆరోగ్యకరమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పార్కుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఇప్పటికే పలు పార్కులను అభివృద్ధి చేశామని, వాటి నిర్వహణ కోసం ప్రత్యేకంగా టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు చేపట్టడం మాత్రమే కాకుండా వాటిని దీర్ఘకాలం నిలబెట్టే విధంగా నిర్వహణ చర్యలు కూడా చేపడుతున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో ప్రజలు సమస్యలు చెప్పినా పరిష్కారం దొరకని పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ప్రజలు కోరిన ప్రతి ప్రాంతానికి వెళ్లి సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. నగరంలోని 42 డివిజన్లలో కూడా ఇదే తరహాలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రజలు తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

# ఇళ్ళన్నారు.. ఇవ్వనే లేదు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 30:**

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో పని చేస్తున్న స్వంత ఇళ్ల స్థలాలు లేని పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు కోరారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు 14,15,16 వార్డులలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిటీ సమితి ఆధ్వర్యంలో దరఖాస్తులు రాశారు. ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లు లేని వారికి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చొప్పున భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి..వచ్చే నెల 12న రెండు సంవత్సరాలు పూర్తి అవుతుందని మధు గుర్తు చేశారు. త్వరలో స్థానిక ఎన్నికలు వస్తాయని ఆ ఎన్నికల లోపు ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికులకు రెండు సెంట్లు చొప్పున కొలిచి ఇవ్వాలని, లేకుంటే మా యూనియన్ మూడు ప్రభుత్వ స్థలాలు చూశామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జీ ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో భూ పోరాటం చేస్తామని మధు హెచ్చరించారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనువాస్ స్పందించి మున్సిపల్ కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మధు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం వెంకటేశ్వరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు దానాల దుర్గమ్మ, యూనియన్ సిటీ ప్రధాన కార్యదర్శి కాకి శారద, సిటీ కోశాధికారి జే సరస్వతి, యూనియన్ సిటీ సహాయ కార్యదర్శి వీ సుకున, కిలారి వీర వెంకటరావు, అల్లం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ఎందరికో ఆదర్శం

- నున్న తిరుమల రావు
- ఘనంగా రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల వేడుక
- 31 మందికి విశిష్ట సేవా పురస్కారాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**



రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శనీయమని తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమల రావు అన్నారు. స్థానిక జాంపేటలో గల ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు లంకపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన "రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదాన (ఆర్వీఈఏ) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ స్వచ్ఛందంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని గుర్తించి విశిష్ట పురస్కారంతో సత్కరించడం మంచి సంప్రదాయమని, ఇది ఎందరికో స్ఫూర్తినిస్తుందని అన్నారు. రోటరీ ఒకేషనల్ సర్వీసెస డైరెక్టర్ సుంకర నాగేంద్ర కిషోర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి.. రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరిస్తోందన్నారు. 202526 సంవత్సరానికి విద్య, వైద్యం, పోలీసు, ఫారెస్ట్, ఆర్టీసీ, మున్సిపల్ కార్పొరేషన్ మున్నగు వివిధ రంగాల అధిపతులతో మాట్లాడి, ఆయా సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 31 మందికి ఈ రోజు రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరిస్తున్నామని తెలిపారు. రోటరీ క్లబ్ గత జిల్లా గవర్నర్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఏకేవీస్వీ భాస్కర్ రామ్, ముఖ్య అతిథి నున్న తిరుమలరావుని జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు లంకపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి దీపిక, అసిస్టెంట్ గవర్నర్ వీవీఎస్ కృష్ణారావు, ఒకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ సుంకర నాగేంద్ర కిషోర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతే ప్రభుత్వ బడుల లక్ష్యం

- ఎంఈఓ నరసింహామూర్తి

**రాజోలు మే 30, మనసులోమాట:**




విద్యార్థులలో సృజనాత్మకతే ప్రభుత్వ బడుల లక్ష్యమని అందుకే తల్లితండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించాలబి మండల విద్యాశాఖ అధికారి గొప్పల నరసింహమూర్తి పేర్కొన్నారు. బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ రాజోలు మండలంలోని ములికిపల్లి, చింతలపల్లి, కూనవరం, సోంపల్లి, పాలగుమ్మి గ్రామాలలో బడి పిలుస్తుంది కార్యక్రమాలు ఎంఈఓ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మన బడి మన భవిష్యత్తు కార్యక్రమంతో మన ప్రభుత్వ పాఠశాలలు భౌతిక సౌకర్యాలలో ప్రైవేట్ పాఠశాలలను మించి పోయాయాని, అత్యాధునిక లాబ్స్, కంప్యూటర్ విద్య విద్యార్థులలో సాంకేతికతకు ఎంతగానో దోహదం చేస్తున్నాయని తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో అందించే పోషకాలు విద్యార్థుల శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని, తల్లికి వందనం ద్వారా వచ్చే మొత్తమును ఎవ్వరికి ఇవ్వనవసరం లేదని ఆ మొత్తని విద్యార్థి భవిష్యత్తుకు ఉపయోగించుకోవచ్చని అన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, షూస్, సాక్స్ లకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా అన్ని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టు ద్వారా లభిస్తాయని తెలిపారు.

అందుకే విద్యార్థి భవిష్యత్తు బాగుండాలంటే మీ పిల్లలను తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కస్తూరి హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు అరుమిల్లి రోహిణి, దొంగ జానకిరామయ్య, ఉపాధ్యాయులు పయిడిపర్తి సత్యనారాయణ మూర్తి, కట్టా రవికుమార్, కలిగితి నాగవేణి, నాగమణి, వెంకాయమ్మ, ఎవివి శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, కె. సత్యనారాయణ, ఎం. బేబీ, జి. మధుసారధి, కె. సాయిగోపాల్, ఎస్. విజయలక్ష్మి, దొంగ సత్యనారాయణ, ఎం. సుమతి, సిఆర్ఎంటి అప్పారి దేవి, ఉంద్రు రామలక్ష్మి తదితరులు పాల్గున్నారు.

# జగన్నాధరావుకు రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 30:**



స్థానిక ఆంధ్ర నగర్ లో గల పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పరస జగన్నాధరావును రోటరీ క్లబ్ అఫ్ రాజమండ్రి రివర్ సిటీ 'రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు' (ఆర్వీఈఏ)తో సత్కరించింది. స్థానిక జాంపేట ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. రోటరీ క్లబ్ గత జిల్లా గవర్నర్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట ఏకే ఎస్వీ భాస్కర్ రామ్, రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు లంకపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి దీపిక, అసిస్టెంట్ గవర్నర్ వీవీఎస్ కృష్ణారావు, ఒకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ సుంకర నాగేంద్ర కిషోర తదితరుల సమక్షంలో ముఖ్య అతిథి, తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు చేతుల మీదుగా జగన్నాధరావు ఈ అవార్డు అందుకున్నారు. ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి.. రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డుతో సత్కరిస్తుంది. రోటరీ క్లబ్ వారి విశిష్ట పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడు జగన్నాధరావుని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు, ప్రముఖ మానసిక వైద్యుడు కర్రి రామారెడ్డి, రాజమహేంద్రవరం అర్బన్ ఎంఈఓ ఎంవీఎం సుబ్రహ్మణ్యం, ఎంఈఓ 2 రమా రజని, విశ్రాంత అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్, పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల కరెస్పాండెంట్ వీ పద్మజ, సీఆర్ఎంటీ జయంతి శాస్త్రి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినందించారు.



# ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

- చిత్రలేఖనం, చేతివ్రాతలో తర్ఫీదు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 30:**

మనం ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండు వద్దనున్న దామెర్ల రామారావు ప్రభుత్వ ఆర్ట్స్ గ్యాలరీలో శనివారం ఉచిత చిత్రలేఖన వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. అనంతరం 'మనం' అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి ఇజ్జిన వినోద్ కుమార్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో నెల రోజుల పాటు విద్యార్థులకు చిత్ర కళలో శిక్షణ ఇచ్చి వారికి బహుమతులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాదేటి రవి ప్రకాష్, తారా నగేష్.. దివంగత దామెర్ల రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతు నెల రోజుల పాటు పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసిన 'మనం' ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు ఇజ్జిన వినోద్ కుమార్, అధ్యక్షురాలు ఇజ్జిన నవీన కుమారిలను అభినందించారు. తారా నగేష్ మాట్లాడుతూ పిల్లలు ఈ చిత్రకళ ద్వారా వికాసాన్ని పొందవచ్చన్నారు. ఈ వేసవి శిబిరానికి విద్యార్థులను పంపిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ట్ గ్యాలరీ కేర్ టేకర్ ఎంపీ గౌరీ, ఆర్ట్ గ్యాలరీ విశ్రాంత సిబ్బంది పి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం చిన్నారులు దామెర్ల ఆర్టు గ్యాలరీలో ఉన్న చిత్రాలను తిలకించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను అవమానించిన వారిని అరెస్టు చెయ్యాలి



**అమలాపురం( మనసులోమాట) మే30**

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నందు శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ముసుగులో కొంతమంది మీడియా సమావేశం నిర్వహించారు. అందులో ప్రొఫెసర్ నాగేశ్వర్ మద్దతుదారులుగా, తెలంగాణా ఉద్యమకారులుగా ప్రాంతీయ విద్వేషాలు రేపేలా వాఖ్యలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి తీవ్ర అవమానం చేశారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ అమలాపురం జనసేన పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం ఫిర్యాదు చేశారు. ప్రాంతీయ విద్వేషాలు రేపిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణ సీఐ వీరబాబుకు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ళ నాగ సతీష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కల్వకొలను తాతాజీ, మాజీ కౌన్సిలర్ యేడిద శ్రీను, సుధా చిన్న, గండి స్వామి, డి ఎస్ ఎన్ కుమార్, మోటూరి సూర్య కిరణ్ జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.



## జట్లపాలెంలో మెగా వైద్య శిబిరం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 30:**




గ్రామం పై అభిమానంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. ఆశ్రం ఆసుపత్రి వైద్య సహకారంతో శనివారం పెంటపాడు మండలం జట్లపాలెంలో గ్రామ పెద్ద రావి గోపాల కృష్ణ వర్ధంతి సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తొలుత శిబిరాన్ని బాబ్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీజీ నుంచి క్యాన్సర్ వరకు పరీక్షలు చేస్తున్నారని, ఇటువంటి వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి వైద్య సేవలు పొందాలంటే దాదాపు రూ.5వేలు పైబడి ఖర్చు అవుతుందన్నారు. ఆశ్రం ఆసుపత్రి సౌజన్యంతో ఉచితంగా వైద్యం అందిస్తున్నారన్నారు. నిర్వాహకులు మణికంఠను ఆయన అభినందించారు. ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ గోపాలకృష్ణకు గ్రామంలో మంచి పేరు ఉందన్నారు. ఆయన కుమారుడు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. మాజీ జెడ్పీటీసీ కిలపర్తి వెంకటరావు, ముదునూరు సొసైటీ చైర్మన్ దాసరి అప్పన్న, కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, నిర్వాహకులు మణికంఠ, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధిక శబ్ధాలతో వాహనాలు నడిపితే చర్యలు: సీఐ

- **రరాజోలు సీఐ సురేష్ బాబు హెచ్చరిక**
- **రాజోలు మే 30, మనసులోమాట:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం లో యువకులు తమ ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా అధిక వేగంతో, పెద్ద పెద్ద శబ్దాలతో వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రాజోలు సీఐ వి.సురేష్ బాబు హెచ్చరించారు. రాజోలు సిఐ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29 తేదిన మలికిపురం మండలం లక్కవరం గ్రామంలోని సినిమా ధియేటర్ వద్ద మహేష్ బాబు అతిథి సినిమా రీ రిలీజ్ సందర్భంగా కొంత మంది యువకులు తమ బైక్ ల సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలు వచ్చేవిధంగా వాహనాలను నడుపుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగించారని అన్నారు. వారిని గుర్తించి సైలెన్సర్లు మార్చిన వాహనాలను, సైలెన్సర్ లేని వాహనాలను, ముందు వెనక నెంబర్ ప్లేట్ లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసామన్నారు. ఎవరైనా యువకులు, కాలేజీ స్టూడెంట్లు తమ అభిమాన హీరోల సినిమా రిలీజ్ రోజున బైకులపై ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించడం గాని, సైలెన్సర్లు ఊడదీసి సౌండ్ పొల్యూషన్ కలిగిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించిన, రోడ్లను బ్లాక్ చేయడం వంటివి చేసిన వారిపై, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపినా, మైనర్లకు మోటార్ సైకిల్ ఇచ్చి ప్రోత్సహించిన తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు తప్పవని హెచ్చరించారు.

# అంగన్‌వాడీ- ఆశా వర్కర్ల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు

- **కేంద్ర ఆరోగ్య శాఖ సానుకూల స్పందనపై ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి హర్షం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

గ్రామీణ ఆరోగ్య, పోషణ వ్యవస్థకు వెన్నెముకలుగా పనిచేస్తున్న ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సదుపాయాల కల్పన, వ్యాధుల ప్రారంభ దశ గుర్తింపు, పోషకాహార అవగాహన, పారదర్శక ప్రోత్సాహక వ్యవస్థలపై తాను లోక్‌సభలో ప్రస్తావించిన అంశాలకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సమగ్ర సమాధానం ఇవ్వడం సంతోషకరమని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఏడాది మార్చి 13న లోక్‌సభలో రూల్ 377 కింద తాను ప్రస్తావించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు పలు కీలక చర్యలు చేపట్టడం అభినందనీయం అన్నారు. కోవిడ్19 వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అంకిత భావంతో పనిచేసిన ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం వారి శిక్షణ, సంక్షేమం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం శుభ పరిణామం అన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద నిరంతర నివాస, అనివాస శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, తల్లిశిశు ఆరోగ్యం, పోషణ, డిజిటల్ హెల్త్, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలపై సమీకృత శిక్షణ మాడ్యూల్స్ అమలు చేయడం, జిల్లా, బ్లాక్ స్థాయిలలో స్కిల్ ల్యాబ్స్, రిఫ్రెషర్ శిక్షణలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఎంపీ తెలిపారు. అలాగే డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫార్ములు, వ్యాధుల ప్రారంభ దశ గుర్తింపు, కమ్యూనిటీ భాగస్వామ్యంపై నైపుణ్యాధారిత శిక్షణలు, హెచ్‌బీవైసీ, ఎన్‌సీడీ స్క్రీనింగ్, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిర్ సేవలపై ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు పేర్కొన్నారని చెప్పారు.

ఎన్ఐఓఎస్ సహకారంతో ఆశా సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ ద్వారా సర్టిఫికేషన్‌తో పాటు ఆర్థిక ప్రోత్సాహకాలు, మానసిక ఆరోగ్యం, వృద్ధుల సంరక్షణ, అత్యవసర సేవలపై ఈలెర్నింగ్ మాడ్యూల్స్, ఆయుష్మాన్ భారత్‌పీఎంజేఏవై



కవరేజ్, ఆశా ఘర్‌లు, ఆశా అవార్డులు, ఉన్నత విద్య అవకాశాలు వంటి సంక్షేమ చర్యలు కూడా అమలులో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం వివరించిందని తెలిపారు. అదే విధంగా చెల్లింపులు, పని వాతావరణానికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం నిర్మిత ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా కార్యకర్తల సమస్యలకు వేగంగా పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఈ చర్యలు ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల సేవలకు మరింత గౌరవం తీసుకురావడమే కాకుండా గ్రామీణ భారత దేశ ఆరోగ్య, పోషణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని పురంధరేశ్వరి అన్నారు. తాను లోక్‌సభలో ప్రస్తావించిన అంశంపై స్పందించి, సానుకూల చర్యలు చేపట్టిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ప్రతాపరావు జాదవ్‌కు ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఎంపీ పురంధరేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజమహేంద్రవరంలో జాబ్ మేళా

- **49 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక**
- **జిల్లా ఉపాధి అధికారిణి సీహెచ్ శిరీష**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళా నిర్వహించారు. రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలైన క్లౌడ్ మెల్లో, సంధ్యా మెరియన్ కంపెనీలు పాల్గొని తమ సంస్థలలో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాల భర్తీ కోసం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. మొత్తం 125 మంది అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కాగా, వారి విద్యార్హతలు, ప్రతిభ ఆధారంగా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 49 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష తెలిపారు

. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ తరహా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో ఉద్యోగ మేళాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ సీహెచ్ రాజ్‌కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ పావని ప్రియ, నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.






## జనసంద్రంగా తొలి తిరుపతి క్షేత్రం

**పెద్దాపురం (మనసులో మాట) మే 30;**



యావత్తు భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రం శనివారం జనసంద్రంగా మారింది. శ్రీ శృంగార వల్లభ స్వామి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వేలాది మంది భక్తులు ఏడు వారాలు స్వామిని దర్శించేందుకు నడిచి వచ్చారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

ఆలయ కమిటీ చైర్మన్ మొయిల్లా సంధ్య, ఈవో వడ్డీ వీరభద్రరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు పెద్దింటి నారాయణచార్యులు శ్రీ భూ సమేత శ్రీ శృంగార వల్లభ స్వామికి విశేష పూజలు చేశారు. శనివారం ఒక్కరోజే స్వామి దర్శనాలకు వచ్చిన భక్తుల ద్వారా స్వామివారికి రికార్డు స్థాయిలో మూడు లక్షల, 06వేల770 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయంలో ఉదయం భక్తులకు మజ్జిగ,పులిహోర పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న సమర్పణ నిర్వహించారు. ఎండలు దడ పుట్టిస్తున్న యాలాదిగా భక్తులు స్వామి దర్శనాలకు సరళి రావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గ్రామ మాజీ సర్పంచ్ మొయ్యిళ్ళ కృష్ణమూర్తి, గ్రామస్తులు, దేవాదాయ శాఖ సిబ్బంది భక్తుల సేవలో పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం

**కాకినాడ (మనసులో మాట) మే 30**




మల్లాడి రాజేంద్రప్రసాద్ కనకదుర్గ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక 36వ డివిజన్ లక్ష్మీ గణపతి ఆలయంలో సుమారు వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భాగంగా కాకినాడ పార్లమెంట్ జనసేన పార్టీ ఎలక్షన్ కమిటీ సభ్యులు మరియు మల్లాడి ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదనే ఉద్దేశంతో పేదలకు వృద్ధులకు మహిళలకు బాటసారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మల్లాడి రాజేంద్రప్రసాద్ అభిమానులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్లను ఇబ్బంది పెట్టొద్దు



**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 30:**

మొక్కజొన్న లోడు దిగుమతి చేసి పంపించాలని, లేకుంటే తానే దిగుమతి చేసి పంపిస్తానని, లారీ డ్రైవర్లను ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సీడబ్ల్యూసీ గోడౌన్ అధికారులకు సూచించారు. శనివారం తాడేపల్లిగూడెం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ లారీ డ్రైవర్లు తమ దుస్థితిని ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ లారీ డ్రైవర్లకు ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలన్నారు. అనంతరం లారీ డ్రైవర్లకు భోజన ఏర్పాట్లు చేశారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుల నియామకం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ఆహార భద్రత చట్టం అమలు, ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ, బాధ్యతాయుత వ్యవస్థను నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో సభ్యులుగా గొట్టిముక్కల అనంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు, డీఎస్ రాజేశ్వరరావు, బిక్కిన సత్యనారాయణ, సలాది ఉదయ భాస్కర్, యార్లగడ్డ రాణిలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కో చైర్మన్లు గా జడ్పీ చైర్మన్లు, వైస్ చైర్మన్ గా జాయింట్ కలెక్టర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారు. జాతీయ ఆహార భద్రత చట్టంలోని అన్ని పథకాల అమలును నిరంతరం పర్యవేక్షించడం. చట్టంలోని నిబంధనల ఉల్లంఘనలు, అవినీతి, నిధుల దుర్వినియోగం లేదా అక్రమాలు గుర్తించిన పక్షంలో లిఖిత పూర్వకంగా జిల్లా ఫిర్యాదుల పరిష్కార అధికారికి తెలియజేయడం, మధ్యాహ్న భోజన పథకం, సామాజిక సంక్షేమ హాస్టళ్లు, ఐసీడీఎస్ వంటి ఇతర సంక్షేమ పథకాల కింద సరఫరా అవుతున్న ఆహార ధాన్యాలు లేదా భోజనాల నాణ్యతను పర్యవేక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసింది.

# జిల్లాలో రేషన్ కార్డు సభ్యుల ఈ-కేవైసీ 98.71 శాతం పూర్తి

- **ఇంకా 23,434 కార్డు దారులు.. జూన్ 15 లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి**
- **జిల్లా జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**



తూర్పు గోదావరి జిల్లాలో రేషన్ కార్డు సభ్యుల ఈకేవైసీ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 6 లక్షల 52 వేల రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 18 లక్షల 35 వేల మంది లబ్ధిదారులు ఉన్నారని చెప్పారు. వారిలో 17 లక్షల 91 వేల మంది సభ్యులు ఇప్పటికే ఈకేవైసీ పూర్తి చేసుకున్నారని, ఇది మొత్తం లబ్ధిదారుల్లో 98.71 శాతమని వెల్లడించారు. జిల్లాలో ఇంకా 23,434 రేషన్ కార్డు లకు సంబంధించిన సభ్యుల ఈకేవైసీ పూర్తి కావాల్సి ఉందన్నారు. వీరిలో రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో 13,107 , కొవ్వూరు డివిజన్ పరిధిలో 10,327 కార్డులకు చెందిన లబ్ధిదారుల ఈకేవైసీ పెండింగ్‌లో ఉందని వివరించారు. జూన్ 15 లోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. ఈకేవైసీ పూర్తి కాని వారి వివరాలు అందుబాటులోనే తహసీల్దార్ కార్యాలయంలో, రేషన్ దుకాణాలు, గ్రామ సచివాలయాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈకేవైసీ పూర్తి చేయని సభ్యుల వివరాలు తహసీల్దార్లు, వీఆర్వోలు, రేషన్ డీలర్ల ఈపీడీఎస్ లాగిన్లలో అందుబాటులో ఉన్నాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు సభ్యులు తమ ఈకేవైసీ స్థితిని వెంటనే తనిఖీ చేసుకుని, పూర్తి చేయని వారు ఆధార్ నెంబర్‌తో సమీప ఫెయిర్ ప్రైస్ (ఎఫ్‌పీ) దుకాణంలో ఇపాస్ యంత్రం ద్వారా ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చన్నారు. అదే విధంగా స్వర్ణ గ్రామస్వర్ణ వార్డు సచివాలయాల్లోని వీఆర్వోలను సంప్రదించి కూడా ఈకేవైసీ పూర్తి చేయించుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరంగా అందు కోవాలంటే రేషన్ కార్డు సభ్యులందరూ ఈకేవైసీ పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఈకేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవోలు, తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 100 శాతం ఈకేవైసీ పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారని చెప్పారు.

# "సీఎం తుని పర్యటనకు భద్రతా సమీక్ష"

- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా**

**తుని (మనసులో మాట) మే 30**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1వ తేదీన తుని మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం చామవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా, సీఎం భద్రత అధికారి కృష్ణారావు ఇతర రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి ఏఎస్ఎల్ (అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైజనింగ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్న ప్రదేశాలన్నిటిని జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఎం భద్రత అధికారులు.. రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారులతో కలిసి ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, పార్టీ క్యాడర్ సమావేశం వేదిక, ప్రజా వేదిక, స్టాల్స్, పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛను పంపిణీ చేయనున్న లబ్ధిదారుల గృహాన్ని అక్కడ పరిస్థితులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుని మండలం చామవరం గ్రామం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి పునాది

- **సెట్రాజ్ సీఈఓ ఎస్వీకే కాశీ విశ్వేశ్వరరావు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

విద్యార్థులు, యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని సెట్రాజ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎస్వీకే కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను శనివారం సెట్రాజ్ సీఈఓ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎం ఎం శేషగిరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే రామచంద్రరావు సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మర్ కోచింగ్ క్యాంపుల్లో పాల్గొంటున్న క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, ఉషు విభాగాల్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను కలుసుకుని వారి ప్రతిభను పరిశీలించారు.

అనంతరం ప్రభుత్వ ఎస్కేవీటీ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్ శిక్షణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా సెట్రాజ్ సీఈఓ మాట్లాడుతూ ఉషు వంటి ఆత్మరక్షణ క్రీడల్లో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి క్రీడలు




ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా ఆత్మ విశ్వాసం, ఆత్మస్థైర్యాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి డీఎం ఎం శేషగిరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కే రామచంద్రరావు, కోచ్‌లు, క్రీడాకారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# డీఆర్వో సీతారామ మూర్తి సేవలు అభినందనీయం

- **పదవీ విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో గడపాలి**
- **మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**




తూర్పు గోదావరి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) టీ సీతారామమూర్తి గత ఏడాదిన్నర కాలంగా జిల్లా పరిపాలనలో అందించిన సేవలు అభినందనీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ కందుల దుర్గేష్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం అనంతరం వయోపరిమితి కారణంగా పదవీ విరమణ పొందుతున్న డీఆర్వో టీ సీతారామమూర్తిని మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జిల్లా పరిపాలనలో డీఆర్వో సీతారామమూర్తి అంకిత భావంతో విధులు నిర్వహించారని, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలు, కుటుంబ సభ్యుల మధ్య సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ సీతారామమూర్తి సుదీర్ఘ ప్రభుత్వ సేవలో ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో పనిచేశారని కొనియాడారు. తన అనుభవాన్ని జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు సమర్థవంతంగా వినియోగించారని తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనలో సీతారామమూర్తి ప్రత్యేక గుర్తింపు పొందారని, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అధికారిగా మాత్రమే కాకుండా అందరితో సత్సంబంధాలు కలిగి పనిచేసిన వ్యక్తిగా సీతారామమూర్తి గుర్తుండిపోతారన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి తన అనుభవంతో మార్గనిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, అధికారులు కలసి డీఆర్వో టీ సీతారామమూర్తిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వై మేఘా స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



## రామేశ్వరం మెట్టపై వైయస్సార్ కాంగ్రెస్ ఆందోళన

**పెద్దాపురం (మనసులో మాట) మే 30;**

పెద్దాపురం డివిజన్ రామేశ్వరం మెట్టపై జగనన్న కాలనీ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు శనివారం నిర్వహించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజల కోసం రామేశ్వరం మెట్టపై ఇళ్ల స్థలాలను మంజూరు చేయగా, ఆ స్థలాన్ని కార్పోరేట్ సంస్థలకు దార దత్తం చేస్తారా? అంటూ... నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు మాట్లాడుతూ 11 గ్రామాల పేద ప్రజలకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చిన స్థలంలో చెత్తతో విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారా అంటూ ప్రశ్నించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్పపై దొరబాబు తీవ్రంగా ధ్వజమెత్తారు. తక్షణమే పేదల ఇళ్ల స్థలాలను పరిరక్షించాలని దొరబాబు డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల స్థలాలు కార్పొరేట్ సంస్థలకు ఎందుకు కట్టబెడుతున్నారో ఎమ్మెల్యే చినరాజ్యప్ప సమాధానం చెప్పాలని దొరబాబు కోరారు. పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు నెక్కంటి సాయి ప్రసాద్, ఆవాల లక్ష్మీనారాయణ,పాగా సురేష్ కుమార్, ఇరుసుమల్ల సాయి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్రం వాడుకలోకి వస్తే
## అయినవిల్లి మండల సర్వ సభ్య సమావేశం

**అయినవిల్లి (మనసులోమాట) మే 30:**

అయినవిల్లి మండలం అయినవిల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న 400 11 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం లో ఉందని అది డిశంబరు నెలలో పూర్తవుతుందని అది వాడుకలోకి వస్తే మండలంలో విద్యుత్ సమస్యలు పూర్తిగా తగ్గుతాయని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం అయినవిల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి నాగవి జయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ హాజరయ్యారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు వేసవికాలం కాబట్టి మండలంలో లోవోల్టేజ్ విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి సమస్యలు పరిష్కరించాలని సమావేశం దృష్టి కి తీసుకొచ్చారు. దీనిపై విద్యుత్ ఏఈ సమాధానం ఇచ్చారు. అసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం అయినవిల్లి లో 400 11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏపి ట్రాన్స్కో సంస్థ నిర్మాణం చేపడుతుందని డిశంబరు నెలలో ఇది వాడుకలోకి వస్తుందని ఆ తరువాత అయినవిల్లి మండలం నిత్యం విద్యుత్ ఉంటుందని ఎటువంటి విద్యుత్ సమస్యలు తలెత్తవని చెప్పారు. ఇటీవల పదవతరగతి పరీక్షలు ఫలితాల్లో మండలం ప్రథమ స్థానం రావడంతో ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అభినంధచారు. అనంతరం అయినవిల్లి మండలంలో పలు పంచాయతీలకు పారిశుధ్యంరిక్షాలు,చెత్తబుట్టలు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపణీ చేసారు. సమావేశం అనంతరం అయినవిల్లలో మారెట్ యార్డ్ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. దీనిపై చర్యలు తీసుకొని రైతులకు మేలుకలిగేలా చూస్తానని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ హామి ఇచ్చారు.ఈ కార్యక్రమం లోతహాశీల్దార్ విద్యాపతి,డిప్యూటీ ఎంపిడివో వాణి బెహారా మండలస్తాయి అధికారులు కూటమి నాయకులు ఎంపిటీసిలు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాల వేదిక
# సిఐటియు

**కాకినాడ మనసులో మాట మే 30**

1970 మే 30 న ఏర్పడిన సి ఐ టి యి 56 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వాసంశెట్టి చంద్రావు సి ఐ టి యి జెండాను ఆవిష్కరించారు. అనంతరం సి. హెచ్. అజయ్ కుమార్ చంద్రరావులు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత గత ఐదున్నర దశాబ్దాల కాలంలో సంఘటిత అసంఘటిత సేవా రంగాల్లో కార్మిక సంక్షేమం కోసం స్థానికంగా దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మె పోరాటాల్లో సిఐటియు కీలకమైన పాత్ర నిర్వహించిందని వారన్నారు. 1975 లో జరిగిన భారత రైల్వే కార్మికుల సమ్మె నుండి నేటి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ పరి రక్షణకై జరుగుతున్న పోరాటాలు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల మున్సిపల్ పంచాయతీ అంగన్వాడి ఆశ తదితర రంగాల కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ల కోసం జరుగుతున్న ఉద్యమాలకు సిఐటియు అండగా నిలిచిందని వారన్నారు. కార్మికులు వివిధ సంఘాల మధ్య ఐక్యతను సాధించడం లో పాలకవర్గాల దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించడంలో సిఐటియు చారిత్రాత్మకమైన పాత్రను నిర్వహిస్తున్నదని అజయ్ కుమార్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో వీరభద్రరావు యేసు సత్యనారాయణ సందీప్ కన్నా తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- **రాష్ట్ర ఎస్టీ కమిటీ చైర్మన్ సోళ్ల బుజ్జి రెడ్డి**

**రంపచోడవరం, (మనసులో మాట)మే 30**

పోలవరం జిల్లాలోని వివిధ సమస్యల దరఖాస్తులను గిరిజనుల నుండి స్వీకరించి నిబంధన ప్రకారం సమస్యలు పరిష్కారం కొరకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బోజ్జిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్టీ కమిషన్ వారి క్యాంపు కార్యాలయంలో వివిధ సమస్యల దరఖాస్తులను స్వీకరించే విధంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్లు గొర్లె సునీత, కాకి.లక్ష్మి, కిలో సాయిరాం గ్రివెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనులకు సంబంధించిన వివిధ రకాలైన సమస్యలు నిబంధన ప్రకారం ఎస్టీ కమిషన్ పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంతాలలోని గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగా కమిటీ తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని వచ్చిన సమస్యల దరఖాస్తులను ఆయా శాఖ అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు సంబంధించిన సమస్యలు మా దృష్టికి తీసుకు వచ్చిన ఎడల పరిష్కారం కొరకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల గ్రామాలైన మంటూర్, మడిపల్లి, పినికిలపాడు తదితర ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ల్యాండ్ టు ల్యాండ్ ముంపు బాధిత గిరిజనులకు ప్యాకేజీ 50 మందికి అమలు చేయాలని కుండ్ల సాయిరాం రెడ్డి, రామన్న దొర, స్వప్న కుమారి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్, ఓ ఎస్ డి కట్ట సాంబయ్య, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె.శంభుడు, సూపరైంటెంట్ బి. కిషోర్, సీఎం ఓ బుడమల మంగిరెడ్డి,చక్రధర్,మడకం వర ప్రసాద్ దొర తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఐర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక



## కచేరిపేటలో ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**కాకినాడ (మనసులో మాట) మే 30**

సిఐటియు ఏర్పడి 56 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కాకినాడ కచేరిపేట నందు లక్ష్మీ దాస్ భవన్ ప్రాంగణంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిఐటియు నగర కన్వీనర్ మలకా రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సిఐటియు వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు బీటీ రణధీవే పి.రామ్మూర్తి పర్వ సత్యనారాయణ నండూరి ప్రసాదరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ 1970 మే 30 వ తేది న ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించి 56 ఏళ్ళు పూర్తి చేసుకుందని పెట్టుబడిదారీ అనుకూల దోపిడీ విధానాలపై సిఐటియు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఇతర కార్మిక సంఘాలతో ఐక్య పోరాటాలు నిర్వహించడంలో సిఐటియు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నూతన ఆర్థిక విధానాలు 1991 ప్రారంభించిన 36 ఏళ్ల అనంతరం దేశం తెరుకోలేని అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రజల సంపద ఆవిరి అయిపోతుందని ఇదే సమయంలో వేళ్ళ మీద లెక్కపెట్టె బడా పెట్టుబడిదారులైన అదాని అంబానీల వంటి కొద్ది మంది సంపద విపరీతంగా కేంద్రీకృతం అవుతుందని అందుకు 36 ఏళ్లలో పాలించిన పాలక పార్టీల ఆర్థిక విధానాలే కారణమని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లు ఈ దోపిడీని మరింత తీవ్రతరం చేయడం కోసమే మోడీ అమలు చేస్తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాటాలకు కార్మికులకు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో కనీస వేతనాన్ని సవరించి 15 ఏళ్ల గడుస్తుందని ధరలకు అనుగుణంగా ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నగర కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు దడాల పద్మ ఎరుబండి చంద్రావతి చామంతి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు మంచినీటి సీసాలు పంపిణీ

**కాకినాడ (మనసులో మాట) మే 30**

కదారి సాంబశివరావు భవాని దంపతుల సౌజన్యంతో బాటసారులకు పెన్షనర్ కార్యాలయ సభ్యులచే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమము లో కె. పద్మనాభం ఇబ్రహీం నరసింహారావు అజీజుల్లా సీతారామ మూర్తి.బి భాస్కరరావు సాజిదా శేషగిరి వరలక్ష్మి పాల్గొన్నారు.



# మురుగు నీటి శుద్ధికి డెడికేటెడ్ ఛానల్ అవసరం

- మురుగు నీటిని శుద్ధిచేసి ధవలేశ్వరం బ్యారేజీ దిగువ లంకల్లో వదిలేలా..
- ఒక డెడికేటెడ్ ఛానల్ నిర్మాణం అవసరం
- రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

రాజమహేంద్రవరం గోదావరి నది కాలుష్యంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించి రివ్యూ తర్వాత ఓ కదలిక వచ్చిందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం సాగునీటి సలహా మండలి సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఏపీ పేపర్ మిల్లు కాలుష్యం, రాజమండ్రి నగర, రూరల్ కాలుష్యం, పారిశ్రామిక కాలుష్యం ప్రమాదకరంగా తయారైందని గోరంట్ల చెప్పారు. రాజమండ్రి మురుగు నీటిని శుద్ధిచేసి గోదావరిలో ధవళేశ్వరం బ్యారేజ్ దిగువ లంకల్లో వదిలేలా ఒక డెడికేటెడ్ ఛానల్ నిర్మాణం అవసరమని అన్నారు. ఇందు కోసం 440 కోట్ల రూపాయలతో ప్రతిపాదన సిద్ధం చేస్తామన్నారు.



కొన్ని ఎస్టీపీ ప్లాంట్లు నిర్మాణం చేయాల్సి ఉందని మురుగునీరును శుద్ధి చేసి బ్యారేజీ దిగువ వదిలితేనే కాలుష్యం నుంచి మోక్షం ఉంటుందని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించిన తర్వాత కాలుష్యం నియంత్రణకై ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారన్నారు. గోదావరి లో రాజమండ్రి మురుగునీరు కలవకుండా చూస్తేనే జలజీవన్ మిషన్‌లో రక్షిత మంచి నీటిని ప్రజలకు అందించవచ్చునన్నారు. జల జీవన్ మిషన్‌లో చేపట్టే పథకానికి ఇచ్చిన ఇరిగేషన్ స్థలంపై కొందరు సొసైటీ పేరుతో కోర్టు కెళ్లారని దాని వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

**కడియం పేపర్ మిల్ లాకౌట్ ఎత్తివేత పై..**

తూర్పు గోదావరి జిల్లా కడియం బ్రాంచ్ ఏపీ పేపర్ మిల్లులో కొనసాగుతున్న లాకౌట్ ను కొంత మందిని తొలగించి ఎత్తివేస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించడంపై మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సీరియస్ అయ్యారు.

గత నెల 27వ తేదీ నుంచి కడియం ఏపీ పేపర్ మిల్లులో కార్మికుల సమ్మెతో యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. అయితే కార్మిక సంఘాలకు యాజమాన్యానికి అనేక చర్చలు జరిగినప్పటికీ సమస్యలు పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రాలేదు. అయినప్పటికీ తాజాగా 59 కాంట్రాక్టు కార్మికులను, వారికి మద్దతు తెలిపినందుకు 11 మంది రెగ్యులర్ కార్మికులను తొలగిస్తూ లాకౌట్ ను ఎత్తివేస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించింది. దీనిపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగించిన వారిని కూడా విధుల్లోకి తీసుకుని లాకౌట్ ని ఎత్తివేస్తేనే అంగీకరిస్తామని, లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే గోరంట్ల హెచ్చరించారు. పేపర్ మిల్లు యాజమాన్యం కార్మికులకు సంబంధించిన వేతనాలు పెంచకపోవటం వారి సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని, యాజమాన్యం వైఖరిని తీవ్రంగా ఖండించారు.




## పెద్దాపురంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

**పెద్దాపురం (మనసులో మాట ) మే 30:**

పెద్దాపురంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ చేపట్టినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఇప్పటివరకు మొత్తం 1500కు పైగా అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, వివిధ వ్యక్తిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగిందన్నారు. శాఖల వారీగా విభజించి, ఆయా అర్జీలపై జిల్లా అధికారుల సహకారంతో చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మహానాడు విజయవంతానికి కృషిచేసిన నేతలందరినీ కూడా ఎమ్మెల్యే చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేతలు రాజా సూరిబాబు రాజు, బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, పడాల వీరబాబు, నూని రామారావు, కాపువరపు కుమార్, గోల్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ మాట మార్చేశారు!

- ఆర్భాటమే తప్ప ఏమీ లేదు
- పేపర్ మిల్లు కాలుష్య సమస్యపై చర్యలు తుస్సు
- ఈ విషయాన్ని ఆర్పీసీ ముందే చెప్పింది
- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 30:**

గోదావరి నది ప్రక్షాళన అంటూ రెండు రోజుల పాటు రాజమహేంద్రవరంలో హడావిడి చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటలకు చేతలకు..ఆయన ఆలోచనలకు చాలా వ్యత్యాసం ఉందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అన్నారు. హడావిడి..ఆపై తుస్సు అంతే అని ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం దాటిన వెంటనే కాలుష్యం పై మాట మార్చటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పేపర్ మిల్లు రాసాయనిక వ్యర్థాల నుండి గోదావరి జలాలను, ప్రజల ఆరోగ్యాలను కాపాడుతానని నమ్మించిన పవన్ కళ్యాణ్.. 262 పంచాయితీలను మురుగు రహితంగా తీర్చిదిద్దాలి అనటం వెనుక మాయ మోసం ఏమిటో వివరించాలని మేడా డిమాండు చేశారు. పేపర్ మిల్లు తెరిచి వుండగా కాలుష్య రహిత పుష్కరాలు నిర్వహించటం సాధ్యమేనా



పవన్ కళ్యాణ్ అని ఆయన ప్రశ్నించారు. ఈ మాత్రం దానికి మా మంత్రి, కలెక్టరమ్మలపై విరుచుకు పడటం ఎందుకు పవన్ కళ్యాణ్ అని ప్రశ్నించారు. గోదావరి జలాలను శుద్ధి చేయమంటే పంచాయితీల మురుగును శుద్ధి చేస్తానంటావు ఏమిటి పవన్ కళ్యాణ్ ?.. రాజమండ్రిలో మాటలు ఒక విధం గాను, అమరావతిలో మాటలు మరో విధంగా ఉండటానికి కారణం ఏమిటో చెప్పగలరా డిప్యూటీ సీఎం పవన్ అని మేడా ప్రశ్నించారు.

పేపర్ మిల్లు యాజమాన్యం మిమ్ములను కలిసిందా.. మీరే మిల్లు యాజమాన్యంతో మాట్లాడారా ..పవన్ కళ్యాణ్ మాటల్లో పొంతన లేక పోయిందన్నారు. మిల్లు తెరిచి వుండగా కాలుష్య రహిత పవిత్ర పుష్కరాలు నిర్వహించటం జరిగే పని కాదని పవన్ కళ్యాణ్ వంటి మేధావులకు తెలియదా అని ప్రశ్నించారు. కొన్ని మీడియా సంస్థలు సైతం సిగ్గూ ఎగ్గూ లేని వార్తలు వ్రాస్తున్నారు.. సమస్య గోదావరి జలాలది, రాజమండ్రి ప్రజల ఆరోగ్యాలది అయినప్పుడు కాలుష్య రహిత పుష్కరాలు నిర్వహిస్తాం అని ఎలా రోత వ్రాతలు వ్రాస్తున్నారని ఆ ప్రకటనలో మేడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కనీసం పుష్కరాల్లో నైనా వాస్తవ కథనాలు రాస్తే జర్నలిజం విలువలు కాపాడినవారవుతారని హితవు పలికారు.

# ఏజెన్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం, (మనసులో మాట)మే, 30**



పోలవరం జిల్లాలోని ప్రైవేటు సంస్థలు ఈ ప్రాంత గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు రావాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐటిడిఏ సమావేశ పహాల్లో డ్రోగో ప్రైవేట్ సంస్థ ద్వారా డ్రోన్ పైలెట్ శిక్షణ కొరకు దరఖాస్తులు సమర్పించిన 30 మందిని ఎంపిక చేసి ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమానికి పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.
ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత ప్రస్తుతం వ్యవసాయం, సర్వే, విపత్తు నిర్వహణ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భవిష్యత్తులో డ్రోన్ రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నందున యువత ఈ రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు జిల్లా యంత్రాంగం మరియు డ్రోగో సంస్థ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.గిరిజన యువతకు ఉపాధి కల్పన డ్రోన్ పైలట్ శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు నూతనంగా ఏర్పాటైన మన పోలవరం జిల్లాలోని నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా 10వ తరగతి పూర్తి చేసిన గిరిజన యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ప్రముఖ డ్రోన్ తయారీ సంస్థ అయిన 'డ్రోగో డ్రోన్స్' తో ఒక ప్రత్యేక ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ వినూత్న కార్యక్రమం ద్వారా జిల్లాలోని 50 మంది గిరిజన యువతకు అత్యాధునిక డ్రోన్ పైలట్ శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారనీ జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. చింతూరు మరియు రంపచోడవరం ప్రాంతాలకు చెందిన 30 మంది గిరిజన యువకులు దరఖాస్తు చేసుకోగా,వారందరికీ ఈరోజు ప్లేస్మెంట్ ఆర్డర్లను అందజేయడం జరిగిందనీ ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు విజయవాడలో 2 నుండి 3 నెలల పాటు డ్రోన్ పైలట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తారనీ ఈ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత, సదరు కంపెనీలోనే 2 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించేలా బాండ్ ఒప్పందం ఉంటుందనీ వీరికి నెలకు సుమారు ₹20,700 జీతం) లభించడం జరుగుతుందనీ ఆయన అన్నారు.అదేవిధంగా రాబోయే రోజుల్లో డ్రోన్లకు మరియు డ్రోన్ పైలట్లకు మార్కెట్లో భారీ డిమాండ్ ఉండబోతోందని ఆయన తెలిపారు. ఈ డ్రోన్ జాబ్స్ మొత్తం 50 ఖాళీలు ఉండగా , ఇప్పటి 30 ఖాళీలను భర్తీ చేయడం జరిగిందని , ఇంకా 20 ఖాళీలు ఉన్నాయని అయన పేర్కొన్నారు.ఈ డ్రోన్ పైలెట్ శిక్షణ మరియు ఉద్యోగాలు కొరకు ఆసక్తి గలవారు. కనీసం 10వ తరగతి అర్హత కలిగి,ఆసక్తి ఉన్న జిల్లాలోని గిరిజన యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు మిగిలిన ఖాళీల కోసం వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ డ్రోన్ పైలెట్ శిక్షణ పొందిన అనంతరం రాను రాను 25వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకు జీతం సంపాదించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ఎంపికైన డ్రోన్ పైలెట్లకు జూన్ 6వ తారీకు నుండి విజయవాడలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని చదువుకున్న గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా వివిధ రకాలైన స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన అన్నారు. రెండో విడత జూన్ 9 వ తారీకు నుండి మరో 20 మందిని దరఖాస్తు సమర్పించిన డ్రోన్ పైలెట్ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈరోజు ఉద్యోగ పత్రాలు పొందిన యువతీ యువకులకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి అంబేద్కర్, డ్రోగో స్వచ్ఛంద సంస్థ అధికారి మోహన్ రెడ్డి,ఎస్.కె నజీర్, రవికుమార్,గోవింద్, మండల వ్యవసాయ శాఖ అధికారి కింటుకూరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు, చిన్నారుల రక్షణ చర్యలపై విస్తృత ప్రచారం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 30:**

మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తాడేపల్లిగూడెం పట్టణ ఆది ప్రసాద్ తెలిపారు. శనివారం తాడేపల్లిగూడెం జీవీ మాల్ సెంటర్లో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ ఆది ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు డీఎస్పీ విశ్వనాథ్ సూచనలతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రధానంగా ఆపరేషన్ చిన్నారి తల్లి, ఆపరేషన్ దండయాన్ గురించి మహిళలు, చిన్నారులు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. లైంగిక దాడులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టడానికి ఆపరేషన్ చిన్నారి తల్లి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడుల్లో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు ఉపకరించే 181, 112, 1930, 1098 టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రించడానికి పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు. పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాదం శ్రీనివాస్, వెంకటరమణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# 33 శాతం సీట్లు కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన తెలుగు మహిళలు

**కాకినాడ (మనసులో మాట) మే 30**

మహిళా సాధికారతే తెలుగు దేశం పార్టీ లక్ష్యం అని మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహిళా రిజర్వేషన్ కు బలమైన పునాది వేసి మహిళా సాధికారతకు బాటలు వేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని కాకినాడ స్మార్ట్ సిటీ నియోజకవర్గ మహిళ నాయకులు మల్లిపూడి నాగ దీపిక తుమ్మల సునీత సుంకర పావని కొపనాతి నాగ కుమారి శనివారం తెలిపారు. పార్లమెంట్ బిల్లుతో సంబంధం లేకుండా తెలుగుదేశం పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించటకు మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు తీసుకున్న నిర్ణయం పై కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్ నందు థాంక్ యు సీఎం సర్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని థాంక్యూ సీఎం సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగర క్లస్టర్ ఇంచార్జ్ మల్లిపూడి నాగ దీపిక మాట్లాడుతూ మహిళా సాధికారత అనేది మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన పార్టీగా తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచి పోతుందని మహిళా రిజర్వేషన్లు మహిళలకు ప్రాధాన్యత పేపర్లు ప్రకటనలకే పరిమితం కాకుండా వాస్తవ రూపం దాల్చేలా మహానాడు లో తెలుగుదేశం పార్టీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని మహిళలకు రాజకీయ స్వేచ్ఛ సముచిత స్థానం కల్పిస్తూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు తీసుకున్న నిర్ణయం అభినంద నీయమని మహిళలకు గౌరవం అవకాశాలు నాయకత్వం కల్పించే పార్టీ తెలుగు దేశం పార్టీ అని అన్నారు. టీ డి పి మహిళా రాష్ట్ర కార్యదర్శి తుమ్మల సునీత మాట్లాడుతూ.. మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం నుండి సామాజికంగా రాజకీయం గా ప్రోత్సహించడం వరకు ప్రతి దశలోనూ తెలుగు దేశం పార్టీ పాత్ర ప్రతి ఆడబిడ్డ మర్చిపోలేనిది అని చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తూ మహానాడు లో తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని మహిళలు గృహాలకే పరిమితం కాకుండా ప్రజా సేవలో భాగస్వామ్యులయ్యేందుకు ఉజ్వల భవిష్యత్ కల్పించేందుకు తెలుగు దేశం పార్టీ బాటలు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్లిపూడి నాగ దీపిక సుంకర పావని తుమ్మల సునీత కలగా శివరాణి గుజ్జు దుర్గ బంగారు సూర్యావతి కోపనాతి నాగ కుమారి వడిసెల దాలమ్మ నల్లూరు తులసి పలివెల లక్ష్మి ముత్యాల రాణి పొంగా సత్య చింతలపూడి భవాని కుసుమ కుమారి వీరంరెడ్డి వెంకటలక్ష్మి మూగు చిన్ని బుర్ర అప్పలనరసమ్మ చెక్క సత్యవతి బుంగా నూకాలమ్మ కోడూరి నీలిమ రామలక్ష్మి రమాదేవి రవణమ్మ జగదాంబ రమాదేవి కలగా సువర్ణ వల్లపు మంగ తదితరులు పాల్గొన్నారు



## లారీ ఢీకొని వివాహిత మృతి

- **మరొకరికి తీవ్ర గాయాలు**

**రౌతులపూడి (మనసులో మాట), మే 30:**



మండలంలోని శృంగవరం గ్రామం సమీపంలో లారీ ఢీకొని వివాహిత మహిళా మృతి చెందింది మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు చెప్పన్నారు. సంఘటన స్థలాన్ని రౌతులపూడి సబ్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శృంగవరం గ్రామానికి చెందిన ఎలమంచిలి అమ్మాజీ భర్త సత్యనారాయణ ఎలమంచిలి చక్రవేణి భర్త ఏసుబాబు ఇద్దరు మహిళలు ఒక శుభకార్యానికి వెళ్లడానికి బస్సు కోసం రాగా క్వారీ లారీ ఢీకొని తీవ్రంగా గాయపడ్డారాని . వైద్య చికిత్స నిమిత్తం కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా ఎలమంచిలి అమ్మాజీ మృతి చెందిందని ఎస్సై వెంకటేశ్వర తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.



## మెగా డీఎస్సీ పై వైసీపీ ఆరోపణలు
# పూర్తిగా అవాస్తవం

- ఎమ్మెల్సీ పేరాభత్తులు రాజశేఖర్

**కాకినాడ (మనసులో మాట) మే 30**

మెగా డీఎస్సీ విషయం లో వైసీపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీకి డీఎస్సీ పై మాట్లాడే హక్కు లేదన్నారు. ఐదేళ్లలో వైసీపీ పాలలో ఒక డీఎస్సీ కూడా నిర్వహించ లేదని ఆయన మండిపడ్డారు. ఉపాధ్యాయులను అవమానించిన వైసీపీ నేతలు ముందుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో అపోహాలు అలజడి సృష్టించడానికి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. వైసీపీ జగన్ మోహన్ రెడ్డి అధికారం లో ఉన్నప్పుడు ఒక డీఎస్సీ పోస్ట్ ఇచ్చిన జాడే లేదని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులకు యువతని మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. టీచర్లు తమ హక్కుల కోసం ధర్నా చేస్తే తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు లాఠీ చార్జిలు చేసిన చరిత్ర సృష్టించారని పెరభత్తులు అక్షేపించారు. అంతేకాక టీచర్లను బ్రాందీ షాపు దగ్గర డ్యూటీలు కూడా వేశారని ఆయన గుర్తు చేసారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డీఎస్సీ నిర్వహించి ఎక్కువ టీచర్ పోస్టు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఎమ్మెల్సి పేరాభత్తుల రాజశేఖర్ తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారం లక్ష్యం

- ఎమ్మెల్యే వేగుళ్ళ

**మండపేట (మనసులో మాట) మే 30**

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యం గా పనిచేస్తున్నామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు నిర్వహించారు. హౌస్సింగ్ కు సంబంధించిన 84 ఫిర్యాదులు వచ్చాయి. విద్యుత్ శాఖ కు సంబంధించిన ఐదు ఫిర్యాదులు వచ్చాయి. పొల్యూషన్ కు సంబంధించిన రెండు అర్జీలు, భూ వివాదం పై ఫిర్యాదు వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ మండపేట నియోజక వర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతి సమస్య సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పరు.తన కార్యాలయం వద్ద పలు సమస్యలు వివరించడానికి వచ్చిన ప్రజల వద్ద కు ఆయనే నేరుగా వెళ్లి వారి సమస్యలను పూర్తిగా శ్రద్ధ గా విని వారికి భరోసా ఇచ్చారు.



# జలధార పనుల్లో అలసత్వం సహించం

- జలధార-జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదు

**ఏలూరు, మే 30(మనసులో మాట)**



జిల్లాలో జలధార జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు.కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశమందిరంలో శనివారం జలధార జలహారతిలో పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలు, చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి, టి.నర్సాపురం మొత్తం తొమ్మిది మండలాలు మండలాలు వారీగా పనుల ప్రగతిపై జిల్లా కలెక్టరు సమీక్ష అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జలధార జలహారతి కాల్వలు, చెరువులలో పూడికతీత పనులను సక్రమంగా చేపట్టడంలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ఎంపిడిఓలు, డ్వామా, ఇరిగేషన్ అధికారులు పనులు నిబంధనల మేరకు పూర్తి అయ్యాయా లేదా అన్నది పరిశీలించకుండా, కేవలం 6 అంగుళాలు పూడికతీత పనులను కూడా పనులు పూర్తి అయినట్లుగా చూపిస్తున్నారన్నారు. కనీసం 2 అడుగుల మేర పూడికతీత తీస్తేనే వాటిలో నీటినిల్వ సామర్థ్యం గతం కన్నా పెరుగుతుందని, జలధార కార్యక్రమం ఉద్దేశ్యం నెరవేరుతుందని, అధికారులు ఆ దిశగా పనిచేయాలన్నారు. జలధార జలహారతి కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వం వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులలో తక్కువ స్థాయిలో పూడికతీత పనులు గుర్తించి వాటిల్లో నిబంధనలతో నిర్దేశించిన మేరకు పూడికతీసి తరవాతే మాత్రమే పనులు పూర్తిచేసి నివేదిక సమర్పించాలన్నారు. కొన్ని మండలాలు లక్ష్యాలు సాధించుటలో వెనుకబడి ఉన్నారని, పద్ధతి మార్చుకోవాలని లేదంటే సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. జలధార జలహారతి పనులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నాణ్యత లోపిస్తే విజిలెన్స్ శాఖా ద్వారా తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. పనులు పూర్తయిన అనంతరం సంబంధిత డ్వామా, ఇరిగేషన్ సిబ్బంది, ఎంపిడిఓ లు ధృవీకరించి నివేదికలు పంపాలన్నారు. పనుల నాణ్యతలోపిస్తే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తానన్నారు.జిల్లాలో జలధార జలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనులు జూన్ 15వ తేదీ నాటికి నూరుశాతం పనులను పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. జూన్ రెండవ వారం వర్షాలు ప్రారంభం కానున్న దృష్ట్యా, కురిసిన ప్రతీ నీటి బొట్టును పరిరక్షించుకునేందుకు పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని అన్నారు. పనులు ప్రారంభించక ముందు, పనులు పురోగతిలో ఉన్నప్పుడు, పూర్తి ఐన తరవాత ఫోటోలు తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. మంజూరైన పనులలో ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో జలధారజలహారతి కార్యక్రమంలో ద్వారా చేపట్టేందుకు అర్హత కలిగిన అన్నిపనులు గుర్తించి పనులను ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఏ పి మైక్రో స్మాల్ మీడియం
## ఎంటర్ప్రైజెస్ కన్సెప్ట్ ఎంతో ప్రయోజనకరం




- ఎమ్మెల్సీ కర్రి పద్మ శ్రీ

**కాకినాడ (మనసులో మాట) మే 30**

వ్యాపార పరంగా అభివృద్ధి చెందేందుకు వెండర్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం చిన్న తరహా వ్యాపార సంస్థలకు ఎంతగానో దోహద పడుతుందని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పేర్కొన్నారు. స్థానిక పిఆర్ గవర్నమెంట్ డిగ్రీకాలేజ్ (అటానమస్ ) లో శనివారం నిర్వహించిన వర్క్ షాప్ కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్న తరహా వ్యాపార సంస్థల ప్రతినిధులు పాల్గొని వర్క్ షాప్ ను జయప్రదం చేశార.ఈ సందర్భంగా కర్రీ పద్మ శ్రీ మాట్లాడుతూ ఏపీ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అనే కాన్సెప్ట్ తో వ్యాపారంలో అభివృద్ధి పరచుకోవడం లో మెలకువలను అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏపీ ఎంఎస్ఎమ్ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఏపీ ఎంఎస్ఎమ్ఈ టూల్, సి ఐ టి డి ప్యూటీ డైరెక్టర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం లో 75 ఈవెంట్లను నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా పదో ఈవెంట్గా ఈరోజు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. రెండు రోజులు పాటు నిర్వహించే ఈ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను క్రయ విక్రయ దారులకు ఒక వేదికను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చారావ్ కుటీర పరిశ్రమ నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మారుమూల గిరిజన గ్రామాలలో 'జన్ మన్' కార్యక్రమం ద్వారా
# విద్యుత్తు వెలుగులు

**ఏలూరు, మే, 30(మనసులో మాట)**

విద్యుత్ సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాలకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు విద్యుత్ వెలుగులు తీసుకువచ్చారు. ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం జె ఏ ఎన్ ఎం ఏ ఎన్) పథకం లో బాగంగా కుక్కునూరు మండలంలోని రావి గూడెం పంచాయతీ లోని చీపురు గూడెం గ్రామంలో 65 లక్షల రూపాయలతో 13 కే డబ్ల్యు మరియు బండారు గూడెం గ్రామం లో 12 కె డబ్ల్యూ సోలార్ ఓ ఎఫ్ ఎఫ్ గ్రిడ్ ఏర్పాటుచేసి అక్కడ ఉన్న 85 ఆదివాసి కుటుంబాలకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ సౌకర్యం కల్పించారు.ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పి.సాల్మన్ రాజు కుక్కునూరు మండలం చీపురుగూడెం లో సోలార్ ఓ ఎఫ్ ఎఫ్ గ్రిడ్ ను ప్రారంభించారు. ఇప్పటివరకు విద్యుత్ వెలుగులు ఎరుగని ఆ మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు తమ గ్రామాలకు పిఎం జన్ మన్ పథకం ద్వారా విద్యుత్ సౌకర్యం అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి లకు తమ కృతజ్ఞతలు తెలియజేసారు.

# నిజాయితికి నిలువెత్తు సాక్ష్యం...

- రూ.20 లక్షల బంగారు నగల బ్యాగ్ దొరికినా... ఆశపడకుండా యజమానికి అప్పగించిన ఏడిద యువకుడు

**మండపేట (మనసులోమాట) మే, 30**

నిజాయితీకి నిలువెత్తు రూపంగా నిలిచారు ఏడిద గ్రామానికి చెందిన నామాల లక్ష్మణ కుమార్. ఈ నెల 24 సాయంత్రం సీతానగరానికి చెందిన పెరిచర్ల శ్రీలేఖ కుటుంబంతో శుభకార్యానికి వెళ్తూ ఆటోలో రూ.20 లక్షల విలువైన బంగారు ఆభరణాల బ్యాగ్‌ను పోగొట్టుకున్నారు. అదే బ్యాగ్ దేవుడు కాలనీ సమీపంలో లక్ష్మణ కుమార్ కి లభించింది. బ్యాగ్‌లోని ఆధార్ కార్డు ఆధారంగా యజమానురాలిని గుర్తించి, కుటుంబ సభ్యుల కు సమాచారం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండపేట మండలం ఏడిద సీతానగరం గ్రామానికి చెందిన గాదిరాజు కృష్ణం రాజు కుమార్తె పెరిచర్ల శ్రీ లేఖ కుటుంబ సభ్యులు ఈ నెల 24 న మల్కిపురం మండలం లక్కవరం గ్రామానికి తమ బంధువులు ఇంటికి ఒక ఆటోలో వెళుతుండగా మార్గ మధ్యలో బంగారు ఆభరణాలతో ఉన్న వారి బ్యాగ్ పడిపోయింది. పి. గన్నవరం మండలం, గంటి గ్రామం వెళ్లి చూసుకోగా బ్యాగ్ కనిపించకపోయే సరికి వెంటనే వెనుతిరిగి చుట్టూ వెతుక్కుంటూ రాగా ఆ బ్యాగ్ దొరకలేదు. మండపేట రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి దొరరాజు ఆధ్వర్యంలో మండపేట రూరల్ ఎస్ ఐ, ప్రత్యేక బృందం గాలింపు చేపట్టారు. ఏడిద గ్రామానికి చెందిన నామాల లక్ష్మణ్ కుమార్ ఆ బ్యాగ్ తనకు ఏడిద గ్రామం లోని మార్గ మధ్యలో దొరికిందని తన నిజాయితీ చాటుకున్నారు.



మండపేట రూరల్ సి ఐ దొర రాజు, ఎస్ ఐ వి. కిషోర్ సమక్షంలో బ్యాగ్‌ను క్షేమంగా అప్పగించారు. ఎలాంటి ఆశకు పోకుండా నగలు తిరిగిచ్చిన లక్ష్మణ కుమార్‌ను పోలీసులు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు. సిఐ దొర రాజు మాట్లాడుతూ.. ఇలాంటి నిజాయితీపరులు సమాజానికి ఆదర్శమన్నారు. లక్ష్మణ కుమార్ చేసిన పని యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ ఘటనతో ఏడిద గ్రామం పేరు మరోసారి మారుమోగింది.

## జూన్ 1న 2.55 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**ఏలూరు, మే, 30(మనసులో మాట)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో జూన్ 1వ తేదీ ఉదయం ఉదయం 7 గంటల నుండి ప్రారంభం అవుతుంది అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలియజేసారు.ఏలూరు జిల్లా లో జూన్ నెలలో 2,55,816 మంది ఫించన్ దారులకు 113.29 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లా లో ఫించన్ లు పంపిణీ 1 వ తేదీన 100 శాతం పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనివార్య కారణం ల చేత 1 వ తేదీన తీసుకోని వారికి 2వ తేదీ న పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో 4959 మంది సచివాలయ మరియు ఇతర ప్రభుత్వ సిబ్బంది తో ఫించనల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో జూన్,1వ తేదీన అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలని, సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7.00 గంటల నుండి పించను పంపిణి జరిగే విధముగా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి ని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సేవా కార్యక్రమాలు అభినందనీయం

- కట్టుంగ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం సందర్శించిన జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట (మనసులో మాట )మే 30**

అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో వడలి, బమిడిపాటి రూరల్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ వడలి భద్రరావు ఆధ్వర్యంలో గౌతమి నేత్రాలయం ప్రముఖ వైద్య సిబ్బందిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి సందర్శించారు. ఈ శిబిరాన్ని ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ మద్దూరి సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప సామాజిక సేవ అని కొనియాడారు. కంటి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి



తగిన చికిత్స అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు.

## ఉపాధి అవకాశాలపై అవగాహన వేదిక

- ఆదివారం గొల్లపాలెంలో ప్రత్యేక సదస్సు ఎంపీడీవో జె. రాంబాబు

**కాజులూరు, (మనసులో మాట) మే 30**



కాజులూరు మండలం లోని మహిళలకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆదివారం గొల్లపాలెం గ్రామంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జే. రాంబాబు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలుపుతూ మహిళలకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ ఏ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయో తెలియజేసి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేందుకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ అవగాహన సదస్సు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సులో ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళలకు మార్గదర్శనం చేయనున్నారు. స్వయం ఉపాధి రంగాల్లో ఆసక్తి ఉన్న మహిళలు ఈ కార్యక్రమంలో హాజరుకావాలని ఆయన కోరారు. సదస్సుకు హాజరయ్యే అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మండలంలోని అన్ని గ్రామాల మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో జే. రాంబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పించి ఈ సదస్సుకు హాజరు అయ్యేలా చేయాలని ఆయన ఆదేశించారు.

## హైవేపై యువకులు బైక్ తో వీరంగం

- వృద్ధుడికి తీవ్ర గాయాలు

**అమలాపురం( మనసులోమాట) మే30:**

రోడ్లపై బైక్ స్టంట్లు, అతివేగం (రాష్ డ్రైవింగ్) అమాయకుల ప్రాణాల మీదకు తెస్తోంది. అమలాపురం ముమ్మిడివరం జాతీయ రహదారిపై శనివారం అటువంటి ఘటనే ఒకటి చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..ఇద్దరు యువకులు FZ బైక్ (నెంబర్: AP40 DC 5669) పై అమలాపురం వైపు వస్తూ రోడ్డుపై తీవ్ర వీరంగం సృష్టించారు.బైక్‌ను ఇష్టమొచ్చినట్లు మెలికలు తిప్పుతూ, కేకలు వేస్తూ, అతివేగంతో స్వైరవిహారం చేశారు. ఈ క్రమంలోనే ఎదురుగా వస్తున్న ఒక వృద్ధుడిని వారి బైక్ బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ వృద్ధుడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సదరు పెద్దాయనకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలంలో రక్త స్రావం అధికమవడంతో స్థానికులు ఆందోళన చెందారు.వెంటనే స్పందించి వారు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని ప్రథమ చికిత్స అనంతరం అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైవేపై యువకులు బైక్ స్టంట్ల పై స్థానికుల ఆగ్రహం వ్యక్తంచేసారు. యువకుల నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై స్థానికులు తీవ్రంగా మండిపడ్డారు. "రోడ్లపై ఇలాంటి వారు కేకలు వేస్తూ, బైక్ స్టంట్లు చేస్తూ వెళ్తుండడం వల్ల నిబంధనల ప్రకారం జాగ్రత్తగా వెళ్లే అమాయకులు కూడా బలవుతున్నారని ఇలాంటి ఘటనలపై పోలీసులు తీవ్రంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలసిన రాజ్యసభ సభ్యుడు సానా

**కాకినాడ (మనసులో మాట) మే 30**

కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం లో జిల్లాలో రాజ్యసభ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన చర్చించారు.అనంతరం జూన్ 1 వ తేదీ న తునిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌తో కలిసి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు తునికి వెళ్లారు.

## కుడ్య చిత్రాల పరిరక్షణకు చర్యలు తీసుకోండి

**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**

పట్టణ సుందరీకరణలో భాగంగా గోడలపై వేసిన కళా చిత్రాలను పరిరక్షించాలని కోరుతూ విశ్వ హైందవ పరిషత్ నాయకులు మున్సిపల్ కమిషనర్ నామ కనకారావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి వేయించిన సాంస్కృతిక పెయింటింగ్‌లపై కొందరు పోస్టర్లు, ప్రకటనలు అంటిస్తూ పట్టణ అందాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళా చిత్రాలు ఉన్న గోడలపై పోస్టర్లు వేసే వారిపై నిఘా ఉంచి, ని



బంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ అధ్యక్షుడు కొండేపూడి శివ నారాయణ పాల్గొన్నారు.

## తణుకులో ఐపీఎల్ ఫైనల్ హంగామా

- **భారీ స్క్రీన్‌పై ఐపీఎల్ లైవ్**



**తణుకు (మనసులో మాట) మే, 30:**

స్థానిక యువత, క్రికెట్ అభిమానుల కోసం తణుకులో ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ భారీ లైవ్ స్క్రీనింగ్ ఏర్పాటు కానుంది.
గుజరాత్ టైటాన్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగబోయే ఈ ఉత్కంఠభరిత పోరును ఉమ్మడిగా వీక్షించేందుకు తగిన ఏర్పాట్లను తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చేశారు.
ఈ మేరకు నియోజకవర్గ యువతకు, విద్యార్థులకు, క్రీడా ప్రేమికులకు ఆయన ప్రత్యేక ఆహ్వానం పలికారు. మే 31, ఆదివారం సాయంత్రం 7:30 ల నుండి మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం కానుంది. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శివాలయం బ్రిడ్జ సమీపంలో ఉన్న 'బాక్స్ క్రికెట్ గ్రౌండ్స్' వేదిక కానుంది.
"యువత శక్తి... తణుకు గర్వం!" అనే నినాదంతో, స్నేహితులతో కలిసి క్రికెట్ పండుగను ఎంజాయ్ చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పుష్కర ఏర్పాట్లపై అధికారుల సమీక్ష సమావేశం



**మండపేట (మనసులో మాట) మే 30**

మండల కేంద్రం స్థానిక కపిలేశ్వరపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పుష్కర స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహేష్ ఆదేశాల మేరకు పుష్కరములు 2027 సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలు విషయమై శనివారం సమీక్ష సమావేశము నిర్వహించారు.
కపిలేశ్వరపురం మండలంలో మొత్తం 9 పుష్కర ఘాట్లుగా గుర్తించినట్లు, వాటిలో తాతపూడి,కపిలేశ్వరపురం ,పెద కోరుమిల్లి, చిన్న కోరుమిల్లి,వాకతిప్ప నారాయణలంక,కేదార్లంక,అద్దంకివారిలంక లలో అన్ని C క్యాటగిరీకి చెందినట్లు,ఈ ఘాట్లను ఆధునీకరణ చేయుటకు ప్రతిపాదనలు పంపించామని గౌతమి గోదావరి హెడ్ లైట్స్ హెడ్వర్క్స్ అధికారులు తెలిపారు.
పంచాయతీరాజ్ శాఖ మండలంలోని గ్రామాల పుష్కర ఘాట్లకు సంబంధించి భక్తులు చేరు ఘాట్లకు ఆయా పంచాయతీ రోడ్లను నిర్మాణము, పటిష్టతలకు ప్రతిపాదనలు పంపడమైనదని పంచాయతీరాజ్ అధికారులు ఈ సమీక్ష సమావేశాలు వివరించారు.
ఆర్ అండ్ బి శాఖకు కు సంబంధించి ముఖ్యమైన రోడ్లకు అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఘాట్ల వద్ద బారికేడ్స్ ఏర్పాటు,శానిటేషన్, లైటింగ్, షామియానాలు పంచాయతీ తదితర భక్తులకు ఏర్పాట్లు,

**త్రాగునీరు, బయో టాయిలెట్ ఏర్పాటు,**

దేవదాయ శాఖ చే పిండ ప్రధానములు సంబంధించిన పురోహితులను నయామకం,ఆదేవిధంగా ఘాట్లకు సమీపంలో ఉన్న ప్రతి దేవాలయం వద్ద భక్తులు సౌకర్యార్థం త్రాగునీరు, క్యూ లైన్ల వద్ద బారికేడ్స్ ఏర్పాటుకు సభలో చర్చించారు.
ఈ సమావేశము లో కపిలేశ్వరపురం మండల తాహసిల్దార్ జి.శ్రీనివాస్ , ఎంపీడీవో బానోజిరావు పంచాయతీ రాజ్,ఇరిగేషన్, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన





**కాకినాడ (మనసులో మాట) మే 30**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1 వ తేది న కాకినాడ జిల్లా తుని మండలం చామవరం గ్రామంలో నిర్వహించనున్న పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తుని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.

ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నిర్వహించ నున్న పేదల సేవలో ప్రజా వేదిక కార్యక్రమం ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ అలాగే పార్టీ క్యాడర్ సమావేశం విజయవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లపై రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం చామవరంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఇన్‌చార్జ్ ఎస్పీ రాహుల్ మీనా ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులు వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశం లో పాల్గొని భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు.
ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు . ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావేదిక కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

అనంతరం వేదిక నిర్మాణం సభా ప్రాంగణం పార్కింగ్ ప్రాంతాలు ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లు తాగునీరు వైద్య సదుపాయాలు ట్రాఫిక్ నిర్వహణ భద్రతా చర్యలను రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు స్వయంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తుని ఎమ్మెల్యే యనమల దివ్య జిల్లా స్థాయి అధికారులు సీఎం సెక్యూరిటీ బృందం ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**పిఠాపురం (మనసులో మాట), మే 30:**



ఇటీవలే సామర్లకోట రోడ్డు ప్రమాదంలో మరణించిన యు.కొత్తపల్లి గ్రామ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం తరపున మంజూరైన రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం బాధితులకు అందజేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పాడా పీడీ డాక్టర్ ఎన్.వి. శివరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గం జనసేన ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్ లు కలిసి ఈ చెక్కులను మృతుల కుటుంబ సభ్యులకు శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల విద్యాభ్యాసానికి మరియు వారి భవిష్యత్తుకు జనసేన పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యు కొత్తపల్లి మండల నాయకులు డా. జ్యోతుల శ్రీనివాస్, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, వేగిశెట్టి సూర్య నిఖిల్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు మొగలి అప్పారావు, సూరిశెట్టి జయకృష్ణ, దానం లాజర్ బాబు, పెంకే జగదీష్, కంచర్ల భవాని శంకర్, వంక కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి

- **కాజులూరు**




పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి
కాజులూరు మండలంలో పనిచేస్తున్న ఐదుగురు పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ త్రీ నుండి గ్రేడ్ టూ పంచాయతీ కార్యదర్శి లుగా పదోన్నతి లభించింది. కోలంక పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న చంద్రశేఖర్ , శీల పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న హేమాదేవి ,బంధనపూడి పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న రవికుమార్ ,సలపాక పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న శివకుమార్ మంజీరు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న శ్రీనివాస్ లకు పదోన్నతి లభించింది వీరు వారం రోజుల్లో గ్రేడ్ టూ పంచాయతీ కార్యదర్శులుగా ఇతర మండలాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు .

# కాకినాడలో ఆపరేషన్ క్లీన్ స్వీప్





కాకినాడ (మనసులో మాట) మే 30

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు కాకినాడ నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి అయిన జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక బాలాజీ చెరువు సెంటర్ వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని కాకినాడ నగరంలోని మూడు డివిజన్ పరిధిలోని పారిశుద్ధ్య పనులను నిర్వహించే విధంగా సుమారు 150 మంది సానిటరీ సిబ్బందితో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం లో కూటమి నాయకులు పాల్గొని మూడు డివిజన్లో ని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని స్వచ్ఛ కాకినాడగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.కాకినాడ నగరం లోని ప్రధాన డ్రైనేజీల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున సిల్ట్ తొలగింపు పనులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . అయితే ప్రజలు డ్రైనేజీల్లో చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి భారీ వర్షాల సమయంలో నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

అందువల్ల ప్రతి పౌరుడు పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వామి కావాలని ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు. ప్రజల సహకారం తోనే కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవు తుందని ఆయన చెప్పారు. పరిశుభ్రత వ్యర్థాల నిర్వహణ డ్రైనేజీ నిర్వహణ అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని అన్ని సర్కిళ్లలో కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్ శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు కూటమి నాయకులు కార్పొరేషన్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి



- **ఎస్సై ఎం. మోహన్ కుమార్**

కాజులూరు (మనసులో మాట) మే 30

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని గొల్లపాలెం ఎస్సై ఎం. మోహన్ కుమార్ కోరారు. శనివారం కాజులూరు మండలంలోని కోలంక శివారులో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని గుర్తించి జరిమానాలు విధించారు. అలాగే వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. యువత ముఖ్యంగా రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు వినియోగించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అధిక వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే పోలీసుల లక్ష్యమని, అందుకే తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు అందించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ మురళి కృష్ణ ,సిబ్బంది సత్తిబాబు, శేఖర్ , నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనే లక్ష్యం: సీఐ

రంపచోడవరం( మనసులో మాట, )మే 30:

పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలోఅడ్డతీగల సర్కిల్ పరిధిలో గంజాయి నిర్మూలనతో పాటు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి వినియోగాన్ని సమూలంగా అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ సంయుక్తంగా కొత్త విధానాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.



గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు ఇటీవల ప్రత్యేక రాపిడ్ టెస్ట్ కిట్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ప్రెగ్నెన్సీ టెస్ట్ తరహాలో పనిచేసే ఈ కిట్ ద్వారా మూత్ర నమూనాలను పరీక్షించి ఫలితాలు తెలుసుకుంటారు. పరీక్షలో కేవలం 'C' గుర్తు మాత్రమే కనిపిస్తే గంజాయి వినియోగించినట్లు (పాజిటివ్) నిర్ధారించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 'C', 'T' గుర్తులు రెండూ కనిపిస్తే నెగిటివ్గా పరిగణిస్తారని వివరించారు.

కొత్తగా గంజాయి అలవాటు పడిన వ్యక్తులను గుర్తిస్తే వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైతే పోలీసుల పర్యవేక్షణలో ఉంచి వ్యసనం నుంచి బయటపడేలా చర్యలు చేపడతామని చెప్పారు. అడ్డతీగల పోలీస్ స్టేషన్కు 25 రాపిడ్ టెస్ట్ కిట్లు కేటాయించగా, ఇప్పటివరకు నిర్వహించిన మూడు పరీక్షల్లోనూ నెగిటివ్ ఫలితాలే వచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గంజాయి విక్రయాలు, వినియోగం ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు సీఐ పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రజలు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదే సమయంలో మహిళలపై వేధింపులు, లైంగిక దాడులు, ఇతర మహిళా సంబంధిత నేరాల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



కోటనందూరు (మనసులో మాట) మే 30

కోటనందూరు లో మండల సిఐటియు అధ్యక్షుడు ముక్కు దుపల్లి బాబురావు,కార్యదర్శి షేక్ పద్మ ల ఆధ్వర్యంలో 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక వర్గం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం నిరంతరము పోరాడుతున్న సంఘం సిఐటియు అని, 1970 మే 30వ తేదీన ఐక్యత పోరాటం అనే నినాదంతో కార్మిక వర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయముగా సిఐటియు ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా నీలపాల

- **పలువురు అభినందనలు**

తాళ్లరేవు (మనసులో మాట) మే 30:

వైఎస్సార్సీపీ తాళ్లరేవు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా నీలపాల శ్రీనివాస్ ఎంపికైనట్లు పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ తెలిపారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో శ్రీనివాస్ ఎంపికైనట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకపత్రం అందించిన్నారు. జి. వేమవరం పంచాయతీ రాయమెరక గ్రామానికి చెందిన నీలపాల శ్రీనివాస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని తెలిపారు. శ్రీనివాస్ ఈ పదవికి ఎంపిక కావడంపట్ల ముమ్మిడివరం నియోజకవర్గం వైఎస్సార్సీపీ కోఆర్డినేటర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, పార్టీ సీఈసీ సభ్యుడు పితాని బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి



సామ్యూల్ సాగర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## 4 లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటం ఉధృతం చేస్తాం



**కాకినాడ (మనసులో మాట) మే 30**

పోరాటాల వేగుచుక్క సిఐటియు 57వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి మధ్య గేటు వద్ద ఉన్న సిఐటియు జండా స్థూపం దగ్గర సిఐటియు జెండాను శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు ఎగరవేశా. ఈ కార్యక్రమానికి అధ్యక్షత సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 మే 30 తేదీన భారత దేశంలో సిఐటియు ఐక్యత పోరాటం అనే నినాదంతో అవిర్భవించిందని నేటికీ 57 వసంతాలలోకి అడుగుపెడుతుందని అన్నారు. సిఐటియు ఏర్పడిన నాటి నుంచి కార్మిక వర్గం మధ్య ఐక్యత కార్మిక సంఘాల మధ్య ఐక్యత తీసుకురావడం కోసం కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం అలుపులేని పోరాటాలు ఎన్నో చేస్తుందని భవిష్యత్తులో కూడా కార్మిక హక్కులు సాధించుకోవడానికి మరిన్ని పోరాటాలు చేస్తుందని అన్నారు. 57వ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పోరాటం మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. అవసరమైతే చలో ఢిల్లీ అయినా వెళ్లి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటం చేస్తుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కనీస వేతనాల సాధన కోసం మరిన్ని పోరాటాలు సాగిస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల సవరణ 2011లో చేసిందని నాటి నుంచి నేటి వరకు అదే వేతనాలకు కార్మికులు పనిచేస్తున్నారని ఈ 15 ఏళ్ల కాలంలో ధరలు విపరీతంగా పెరిగినా వేతనాలు మాత్రం పెంచలేదని తక్షణమే కనీస వేతనాల సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి ఏ హక్కులు లేకుండా బానిసలుగా పనిచేస్తున్నారని వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అందర్నీ రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కోసం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ వంటి ధరలు తగ్గించాలని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయడానికి సిద్ధపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మేడిశెట్టి వెంకటరమణ రమణమ్మ మంగ శేషు రవి తలుపులమ్మ సోమరాజు శ్రీను బాలరాజు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## కోటనందూరు సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు కృష్ణ గెలుపునకు సహకరించండి

- **మాజీ మంత్రి దాడిశెట్టి రాజా**

**కోటనందూరు (మనసులో మాట)మే 30**

కోటనందూరు వైకాపా సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు కృష్ణ స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తారని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బూతు లెవెల్ ఏజెంట్లు ఏకతాటిపైకి వచ్చి గెలుపుకు సహకరించాలని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇప్పటినుండి ప్రజలతో మమేకమై సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని, సర్పంచ్ గా కృష్ణ ని గెలిపించి బహుమతిగా ఇవ్వాలని గ్రామ వైసీపీ క్యాడర్ ను కోరారు

# ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లో అభిమానుల సందడి

- **కాకినాడలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రత్యక్ష ప్రసారాలు**
- **ఉచిత ప్రవేశంతో ప్రత్యేక వినోద కార్యక్రమాలు**

**కాకినాడ (మనసులో మాట) మే 30**



కాకినాడ నగరంలో నిర్వహిస్తున్న ఐపీఎల్ 2026 ఫ్యాన్ పార్క్‌కు క్రికెట్ అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. బీసీసీఐ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఫ్యాన్ పార్క్ కార్యక్రమాన్ని కాకినాడకు తీసుకువచ్చిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కి అభిమానులు యువత కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. సాధారణంగా టైర్2 నగరాల్లో మాత్రమే నిర్వహించే ఈ భారీ స్పోర్ట్స్ ఈవెంట్‌ను కాకినాడలో నిర్వహించేందుకు ఆయన చేసిన కృషి అభినందనీయమని పలువురు తెలిపారు . భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాలు ఏర్పాటు చేయడంతో అభిమానులు స్టేడియంలో కూర్చొని మ్యాచ్ చూస్తున్నట్టే అనుభూతిని పొందుతున్నారు. ప్రవేశాన్ని పూర్తిగా ఉచితంగా ఉంచడం మ్యాచ్‌లతో పాటు సంగీత కార్యక్రమాలు ఫుడ్ స్టాల్స్, ఐపీఎల్ మర్చండైజ్ స్టాల్స్, వివిధ వినోదాత్మక కార్యక్రమాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చిన్నారుల నుంచి యువత వరకు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా సందడి చేస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్ గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్ పార్క్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిమాన జట్లకు మద్దతుగా హర్షధ్వానాలు చేశారు. సాయంత్రం చల్లని వాతావరణంలో కుటుంబ సభ్యులు యువత చిన్నారులు కలిసి మ్యాచ్‌ను ఆస్వాదిస్తూ ప్రత్యేక ఉత్సాహాన్ని ప్రదర్శించారు. దాదాపు 8000 పైగా క్రీడాభిమానులు భారీ ఎల్ఈడి స్క్రీన్ పై మ్యాచ్ ఆస్వాదించారు.ప్రతి ఫోర్ సిక్స్‌కు అభిమానుల కేరింతలతో ఫ్యాన్ పార్క్ మార్మోగి పోయింది. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ ఫ్యాన్ పార్క్‌కు హాజరై అభిమానులతో కలిసి పెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌పై మ్యాచ్‌ను వీక్షించారు. క్రికెట్ పట్ల యువతలో ఉన్న ఆసక్తిని అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నగరంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగుతూ ఉత్సాహం వ్యక్తం చేశారు. ఈ ఫ్యాన్ పార్క్స్ ద్వారా చిన్న పట్టణాల్లో కూడా ఐపీఎల్ సంబరాలను తీసుకెళ్తూ స్టేడియానికి వెళ్లలేని అభిమానులకు అదే తరహా అనుభూతిని అందించడం గొప్ప ప్రయత్నమని క్రికెట్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. కాకినాడలో ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు

- **పోలీసులకు జనసేన ఫిర్యాదు**
- **సోషల్ మీడియాలో అవమానకర వీడియోలపై తక్షణ చర్యలకు డిమాండ్**

**పిఠాపురం, (మనసులోమాట )మే 30:**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పిఠాపురం జనసేన నాయకులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మణికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఎక్స్ (ట్విట్టర్) సామాజిక మాధ్యమంలో ఒక నిర్దిష్ట ఖాతా ద్వారా పవన్ కళ్యాణ్‌ను అవమానపరిచే విధంగా, రాజకీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా వీడియోలను రూపొందించి ప్రచారం చేస్తున్నారని నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు పార్టీ శ్రేణులు, అభిమానుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమని, కానీ వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ తప్పుడు ప్రచారానికి కారణమైన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్, పట్టణ ఉపాధ్యక్షుడు బాలిపల్లి అనిల్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్, కంచర్ల భవాని శంకర్, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు, కొండేపూడి శివ, చెక్కపల్లి వినయ్, మొగిలి రాజా తదితర నాయకులు పాల్గొన్నారు.

# తణుకులో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు

**తణుకు, (మనసులో మాట) మే, 30:**



విద్యార్థులు వ్యాకరణాన్ని సక్రమంగా నేర్చుకోవడం ద్వారా తప్పులు లేని ఇంగ్లీషు వాక్యాలను వ్రాయడంతో పాటు మాట్లాడగలుగుతారని రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు కోట రామ ప్రసాద్ తెలిపారు.

స్థానిక అమరవీరుల భవనంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా తరగతుల మూడో రోజు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కోట రామ ప్రసాద్ విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణంపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు చెస్ ఆట మెళకువలను, గణిత సమస్యల సాధనలో ఉపయోగపడే పద్ధతులను వివరించారు. అలాగే ఒరిగామి కళలో భాగంగా కాగితంతో వివిధ ఆకృతులను తయారు చేసి చూపించడంతో పాటు విద్యార్థులతో వాటిని తయారు చేయించారు. చిత్రలేఖనం, పెయింటింగ్‌లలో శిక్షణ అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, పెయింటింగ్ లలో పోటీలు నిర్వహించారు. వాతావరణం కొంత చల్లబడిన నేపథ్యంలో శిక్షణా శిబిరాన్ని మరో రోజు పొడిగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారంతో శిబిరం ముగుస్తుందని తెలిపారు.

శిబిరానికి హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతరులకు నిర్వాహకులు బిస్కెట్లు,త్రాగునీరు, జామపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## కేఓ అగ్రహారంలో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహనా సదస్సు



**కోటనందూరు (మనసులో మాట) మే 30**

కోటనందూరు మండలం కే ఓ అగ్రహారం గ్రామంలో నాసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులకు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ద్రవ జీవామృతం తయారీ విధానం మరియు ఘన జీవామృతం తయారీ విధానం ప్రత్యక్షంగా చేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. ఫీల్డ్ కోఆర్డినేటర్ B. స్వర్ణలత, న్యాచురల్ ఫార్మింగ్ లీడ్ ఫార్మర్స్ కాపారపు అప్పారావు, అల్లు నాగేశ్వరరావు మరియు ఎన్ ఆర్ ఇ జి ఎస్ సిబ్బంది శివకృష్ణ గ్రామ పెద్దలు ప్రకృతి వ్యవసాయరైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రవ జీవామృతం తయారు చేసే విధానము ఈ క్రింది విధంగా తెలియజేశారు.

**ద్రవ జీవామృతం తయారు చేడానికి కావలసినవి.**

200 డ్రమ్ము - 200 లీటర్లు నీళ్లు
దేశీ ఆవు పేడ - 3 కిలోలు
దేశీ ఆవు మూత్రం - 3 లీటర్లు
బెల్లం - 2 కిలోలు
శనగపిండి / ఏదైనా పప్పు పిండి - 1 కిలో
పుట్టమన్ను - 1 కిలో

**తయారుచేయు విధానము:**

200 లీటర్ల ప్లాస్టిక్ డ్రమ్‌లో నీరు పోయాలి.
ఆవు పేడను బాగా కలపాలి.
ఆవు మూత్రం కలపాలి.
బెల్లాన్ని నీటిలో కరిగించి పోయాలి.
శనగపిండి కలపాలి.
పుట్టమట్టిని ఆ నీటిలో కలపాలి
ఆ మిశ్రమ ద్రవాన్ని నీడలో ఉంచి ఉదయం సాయంత్రం కర్రతో కలపాలి. వారం 10 రోజుల్లో ద్రవజీవామృతం తయారవుతుందని తెలియజేశారు.

ప్రయోజనాలు నేలలో సూక్ష్మ జీవుల సంఖ్య పెరుగుతుంది, మొక్కల వేర్ల పెరుగుదల మెరుగుపడుతుంది.
పోషకాల లభ్యత పెరుగుతుంది.
రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది.
దిగుబడి మరియు నాణ్యత మెరుగుపడతాయి

## ఇక 24 గంటల్లోనే జనన మరణ ధృవీకరణ పత్రాలు: కమిషనర్



**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**

పిఠాపురం మున్సిపాలిటీలో ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేందుకు బిడ్డ పుట్టిన 24గంటలలోపు జనన ధృవపత్రాన్ని, ఎవరైనా మరణించిన 24 నుండి 48 గంటలలోపు మరణ ధృవపత్రాన్ని జారీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు తెలిపారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సేవలు ప్రజలకు వేగంగా అందాలంటే ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది, శ్మశాన వాటికల కాటికాపరులు పూర్తి వివరాలను సేకరించి, డేటాఎంట్రీనమోదు కోసం మున్సిపాలిటీకి తక్షణమే అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ వైద్యులు, శానిటరీ మేస్త్రీలు, శ్మశాన వాటిక వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకేష్ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేసిన మహిళలు







**అనపర్తి ( మనసులో మాట),మే 30:**

తెలుగుదేశం పార్టీ మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదని, నారా లోకేష్ నిర్ణయమే అందుకు నిదర్శనమని అనపర్తి నియోజకవర్గ మహిళా నాయకులు అన్నారు. అనపర్తి నియోజకవర్గం కేంద్ర ప్రాంతమైన అనపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. చట్టసభల్లో ఎన్నో సంవత్సరాలుగా చర్చకు మాత్రమే పరిమితమైన మహిళా రిజర్వేషన్ అంశాన్ని, పార్టీ స్థాయిలో అమలు చేస్తూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని మహానాడు వేదికగా ప్రకటించిన నిర్ణయాన్ని మహిళలు స్వాగతించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే ఆలోచనతో తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళల్లో కొత్త ఉత్సాహం నెలకొంటుందని తెలిపారు. అనపర్తిలో సమావేశమైన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, "మహిళలకు మాటల్లో కాదు. అవకాశాల్లో భాగస్వామ్యం కల్పిస్తున్న నాయకుడు నారా లోకేష్" అంటూ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేసే ఈ నిర్ణయం భవిష్యత్తులో మహిళా నాయకత్వానికి దారి చూపుతుందని అభిప్రాయపడ్డారు. మహానాడు వేదికగా ప్రకటించిన ఈ 33 శాతం రిజర్వేషన్ నిర్ణయం మహిళా సాధికారతకు నాంది పలుకుతుందని, మహిళల రాజకీయ ప్రస్థానానికి ఇది మైలురాయిగా నిలుస్తుందని మహిళా నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి మహాలక్ష్మి, నల్లమిల్లి సుమేగా రెడ్డి, కర్రి శేషారత్నం, ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంప్

- **ఆట పాటలతో అలరించిన చిన్నారులు.**
- **జూన్ 5వ తేదీ వరకు నిర్వహణ.**

**తాళ్లరేవు (మనసులో మాట) మే 30:**



తాళ్లరేవు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి వినోదం, విజ్ఞానం అందించేందుకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు మందాల గంగ సూర్యనారాయణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆట పాటలతో సందడి చేశారు. ప్రారంభానికి వచ్చిన నాయకులు కూడా పిల్లలతో ఆడుతూ పాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందరూ బెలూన్లు గాలిలోకి వదిలి శిబిరాన్ని ప్రారంభించారు. వచ్చే నెల జూన్ 5వ తేదీ వరకు వారం రోజులు పాటు నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. వేసవి సెలవులు సందర్భంగా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ శిబిరం దోహదపడుతుందని వక్తలు అన్నారు. పాటలు డాన్స్ తో పాటు స్పోకెన్ ఇంగ్లీషు, స్పెషల్ తెలుగు, వ్యాసరచన, నీతి కథలు, బొమ్మల తయారీ, డ్రాయింగ్ పై శిక్షణ, క్రికెట్ వాలీబాల్ కబడ్డీ వంటి క్రీడలు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారులలో ఆసక్తిని పెంచడానికి మ్యాజిక్ షో కూడా నిర్వహిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. జూన్ 5వ తేదీ ముగింపు సభ జరిపి ఈ శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆయా విభాగాల వారి బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అత్తిలి బాబూరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధి చోడే శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పట్టా ఆదినారాయణ వర్మ, ఐసిడిఎస్ చినబాబు, చిట్టూరి చలపతి, వాతాడి శివ, ఎండియూడబ్ల్యూఏ అధ్యక్షులు కన్నీడి వెంకటరమణ, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు, క్లబ్ ప్రతినిధులు గుత్తుల మల్లేశ్వరరావు, వెదురు పావులూరి నాని, పాలిక శ్రీనివాస్, పులుపకూర కృష్ణ, తణుకు రాంబాబు, చిట్టి తల్లి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

**అనపర్తి (మనసులో మాట) మే 30:**

అనపర్తి బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనపర్తి నుండి అటు కాకినాడ, రాజమండ్రి వెళ్ళు ప్రయాణీకుల రద్దీ "స్త్రీ శక్తి" పథకం ప్రారంభించిన తరువాత పెరగడం జరిగిందన్నారు. ప్రయాణికులు సౌకర్యార్ధం గ్రామ పంచాయతీ నిధులతో ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణం చేయడం జరుగుతుంది. ప్రయాణికులకే కాదు ,ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి చేయడానికి ముందుటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## సర్ పేరుతో వైసిపీ ఓట్లు తొలగిస్తారు జాగ్రత్త



- **మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా**

**కోటనందూరు(మనసులో మాట) మే 30**

సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో వైసిపి ఓట్లు తొలగించి 2029 ఎన్నికల లో గెలుపు కోసం కూటమి ప్రయత్నిస్తుందని బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తం గా ఉండాలని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా హెచ్చరించారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండల పర్యటనకు వచ్చిన రాజా జగన్నాధపురం, భీమవరపుకోట, కోటనందూరు గ్రామాలలో పర్యటించి బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజా మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని ప్రజా సమస్యలపై స్పందించి ప్రజలకు చేరువగా ఉండాలని అన్నారు. ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ లు ఓటర్ లిస్టులు పట్ల అవగాహన కలిగి ఉండాలని, అధికారులు ఓట్లు తొలగించడానికి ప్రయత్నిస్తే ప్రతిఘటించాలని తెలియజేశారు. జూన్ 12వ తేదీన జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి పెద్ద ఎత్తున తుని తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

డీఎస్సీ నియామకాల్లో అవకతకులు జరిగాయని కొన్ని ఉద్యోగాలు అమ్ముకున్నట్లు కొంతమంది పరీక్షలు రాయకుండా ఇచ్చారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో 1లక్షా 34 వేల ఉద్యోగాలు పారదర్శకంగా ఇచ్చామని అన్నారు. వాలంటీర్లకు 10 వేలు జీతం ఇచ్చి వాడుకుంటామని తెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ విషయం ఎక్కడ ప్రస్తావించలేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మహానాడు పేరుతో స్టంట్లు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని కావున వైసిపి కార్యకర్తలు నాయకులు అందరూ జగన్ ప్రభుత్వంలో చేసిన పనులు ప్రజలకు వివరించగలిగితే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించవచ్చని తద్వారా 2029 ఎన్నికల్లో గెలుపు సునాయాసం అవుతుందని తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులను, కార్యకర్తలను, ఇబ్బందులకు గురిచేస్తుందని 2029 మేము అధికారులకు వచ్చిన తర్వాత అంతకు పదింతలు ఇబ్బందులకు గురిచేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాస్, చింతకాయల చినబాబు, గొర్లి రామచంద్రరావు, వెలగా వెంకట కృష్ణాజి, వేముల రాజబాబు, కొరుప్రోలు కృష్ణ, లంక ప్రసాద్, లంక కృపానందం, నల్లమిల్లి గోవిందు, వత్సవాయి నారాయణ మూర్తి రాజు, తోలెం విజయ్, ముక్కుడుపల్లి బాబురావు, ఉల్లూరి శ్రీను, ఏడిద రవికుమార్, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు



## రెండు నెలల్లో అందుబాటులోకి హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల : ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

- **ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో కేంద్ర నిధుల విడుదల**
- **ఉప్పాడలో పనుల పరిశీలన**

**పిఠాపురం, (మనసులో మాట) మే 30:**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఉప్పాడలో నిర్మాణంలో ఉన్న ప్రతిష్ఠాత్మక స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన సంబంధిత శాఖ అధికారులు, జనసేన నాయకులతో కలిసి ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణాన్ని సందర్శించి నిర్మాణ పనుల ప్రగతిని పరిశీలించారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూ. 12 కోట్ల వ్యయంతో 5.01 ఎకరాలలో ఈ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణం చేపట్టామని, గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నిధులు నిలిచిపోయి పనులు ఆగిపోయాయని ఎంపీ విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి విజ్ఞప్తి చేయడంతో పెండింగ్ నిధులు విడుదలై పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయని ఎంపీ వివరించారు. ఇప్పటికే 98 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన అంతర్గత పనుల కోసం అవసరమైన రూ. 2 కోట్ల అదనపు నిధులను కూడా త్వరలోనే విడుదల చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. పొన్నాడలో ఇప్పటికే ఏర్పాటైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్‌తో పాటు ఈ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ కూడా నియోజకవర్గ యువతకు ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, ప్రభుత్వ అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు దూరంగా ఉండండి భవిష్యత్తును కాపాడుకోండి: ఎస్పీ రాహుల్ మీనా

**అమలాపురం(మనసులోమాట) మే30:**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో "డ్రగ్స్ వద్దు" అనే అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ రాహుల్ మీనా యువతను ఉద్దేశించి మాట్లాడారు.

డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించిన ఎస్పీ, యువత తమ భవిష్యత్తును పణంగా పెట్టవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని






చెప్పారు.

గంజాయి వినియోగం, అక్రమ రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని, ముందుగా పరీక్షలు నిర్వహించి అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టాలు కఠినంగా ఉన్నందున యువత విలువైన జీవితాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. "గంజాయి రహిత సమాజమే మా లక్ష్యం" అంటూ పోలీసులు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు, ముఖ్యంగా యువత సహకరించాలని కోరారు. పోలీసు అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ టి ఏస్ ఆర్ కే ప్రసాద్,పట్టణ సీఐ వీరబాబు ,రూరల్ సీఐ ప్రశాంత్ జిల్లా పోలీసు అధికారులు , ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు .

## ఉపాధి కూలీలకు కంబాల సౌజన్యంతో మజ్జిగ పంపిణీ





**గోకవరం (మనసులో మాట), మే 30 :**

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు సౌజన్యంతో గోకవరం మండలం తంటికొండ గ్రామంలోని ఉపాధి కూలీలకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది శనివారం మజ్జిగను పంపిణీ చేశారు. ప్రస్తుత ఎండలు విపరీతంగా మండుతున్న తరుణంలో ఉపాధి కూలీలకు దాహార్తి తీర్చడానికి కంబాల శ్రీనివాసరావు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన అదుబాటులో లేక పోవడంతో ఆయన తరుపున రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అమెరికాలో ఉన్నపటికీ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఏ నాయకుడు కూడా చేయని విధంగా మూడు నియోజకవర్గాల్లో సొంత నిధులతో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నెల్లి శ్రీను, శేషగిరి, సూర్య ప్రకాష్, వీరబాబు, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలి

**ఏలూరు, మే , 30(మనసులో మాట)**



జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని 48 గంటలలోగా పూర్తిచేవలసిందేనని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనగణన కార్యక్రమం ప్రగతిపై శనివారం సాయంత్రం తహసీల్దార్లు, రెవిన్యూ అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫెరెన్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భముగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జనగణన ను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయవలసిన బాధ్యత తహసీల్దార్లదేనాని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించని అధికారులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ప్రస్తుతం చేస్తున్న జనగణనను 2011 జనాభా వివరాలతో పోల్చి చూడాలని, అధిక సంఖ్యలో హెచ్చు, తగ్గులు ఉన్న ప్రాంతాలలో గణన కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. శాశ్వత వలసదారులు సక్రమంగా నమోదు చేయాలనీ , చనిపోయిన వారి వివరాలను నిబంధనల మేరకు డాకుమెంట్స్ పరిశీలించి తొలగించాలన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో జనగణనలో ఎన్యూమరేటర్లు జాగ్రత్తగా గణన చేయాలన్నారు. ఎట్టిపరిస్థితులలోనూ జనగణన ప్రక్రియను వెంటనే పూర్తిచేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## చక్కెర వ్యాధి గాయాల నివారణపై పరిశోధనకు జాతీయ స్థాయి ఎంపిక

**కాకినాడ (మనసులో మాట) మే 30**

భారత జంతు శాస్త్ర సర్వేక్షణ సంస్థ స్థాపించి 111 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా 16 ప్రాంతీయ కేంద్రాలలో సంప్రదాయ విజ్ఞానం ప్రకృతి పరిరక్షణ అంశంపై నిర్వహించిన జ్ఞాన పోటీలలో కాకినాడకు చెందిన ఉపాధ్యాయుడు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు సంయుక్తంగా హైదరాబాద్ లోని మంచినీటి జీవశాస్త్ర ప్రాంతీయ కేంద్రంలో మే 29, 30 తేదీలలో జరిగిన పోటీలలో కాకినాడ జిల్లా లోని తొండంగి మండలం దానవాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె.వి.కె. మహేశ్వరరావు సమర్పించిన చక్కెర వ్యాధి గాయాల నివారణలో ఉపయోగపడే ఔషధ





వృక్ష జాతులు అనే పరిశోధన పత్రం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ విజయంతో వారు జూన్ 10వ తేదీన డెహ్రాడూన్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చక్కెర వ్యాధి కారణంగా ఏర్పడే గాయాల నివారణలో ఉపయోగపడే ఔషధ వృక్షాల విశిష్టత వాటి ఔషధ గుణాలు సంప్రదాయ వైద్య విజ్ఞానం గురించి జాతీయ స్థాయిలో తమ పరిశోధనను ప్రదర్శించనున్నారు.ఈ సందర్భంగా ప్రాంతీయ కేంద్ర సంచాలకురాలు డాక్టర్ దీపా జైస్వాల్, ఆంధ్రప్రదేశ్ ఔషధ వృక్షాల మండలి సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో విజయం సాధించి తెలుగు రాష్ట్రాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు కె.వి.కే మహేశ్వరరావు ను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలుగు రాష్ట్రాలకు కాకినాడ జిల్లాకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.సంప్రదాయ విజ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధన తో అనుసంధానిస్తూ ప్రకృతి పరిరక్షణకు దోహదపడే ఈ పరిశోధన జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం కాకినాడ జిల్లాకు గర్వ కారణమని విద్యావేత్తలు అన్నారు

## బైక్ అదుపుతప్పి చెరువులో పడి యువకుడు మృతి

- **ఎస్సై వెంకటేష్**

**పిఠాపురం, (మనసులో మాట ) మే 30:**

యు కొత్తపల్లి మండలంలోని పాత ఇసుకపల్లి సమీపంలోని మలుపు వద్ద బైక్ అదుపుతప్పి చెరువులో పడిపోవడంతో ఒక యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు.

ముగ్గురు యువకులు బైక్‌పై అన్నవరం నుండి కోనపాప పేట, మూలపేట మీదుగా తిరిగి పిఠాపురం వస్తుండగా శనివారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది.మలుపు వద్ద బైక్ వేగం అదుపుకాక పక్కనే ఉన్న చెరువు లోకి దూసుకెళ్లడంతో పిఠాపురం అయితే నగర్‌కు చెందిన సాకా సాయిరాం(16) అనే యువకుడు అక్కడికక్కడే మరణించాడు. గాయపడిన మిగిలిన ఇద్దరు యువకులను మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాయిరాం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు. ఈ సంఘటనతో అయితే నగర్ ప్రాంతంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## వంతెన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల

**గోకవరం (మనసులో మాట), మే 30 :**

ఏజెన్సీ మొక్క ద్వారం, మండల కేంద్రం గోకవరం లోని నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ పర్యవేక్షించారు. రోడ్డు విస్తరణలో వ్యాపార దుకాణాలు పాక్షికంగా నష్టపోవడం వలన దుకాణదారులు ఎమ్మెల్యే కు తమ గోడును మొర పెట్టుకోవడం జరిగిందన్నారు. నష్టపోతున్న దుకాణదారులను ఆదుకోవాలని రాజమహేంద్రవరం ఆర్డీఓ ఆర్ శివ రాముడు ను కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ వారు గత వైసిపి ప్రభుత్వంలో అప్రూవల్ చేసిన డిపిఆర్ కొనసాగిస్తున్నార



ని, బ్రిడ్జి మార్పునకు ఢిల్లీ వెళ్లి నేషనల్ హైవే అథారిటీ వారిని కోరడం జరిగిందన్నారు. అయితే డిపిఆర్ మార్పు జరిగితే టెండర్ రద్దు అవుతుందని, మరల కొత్త డి పి ఆర్ కు ఎక్కువ సమయం పడుతుందని వారు తెలపడం వలన ట్రాఫిక్ తీవ్ర సమస్యగా మారిందని , తప్పని పరిస్థితుల్లో వల్ల బ్రిడ్జి పనులను ప్రారంభించవలసిన పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై ఇప్పుడు గత వైసిపి నాయకులు రూపొందించిన డిపిఆర్ పై విమర్శలు చేయదలుచుకోలేదని , కేవలం ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసమే ఆలోచిస్తున్నామన్నారు. అదేవిధంగా బ్రిడ్జి విస్తరణలో దగ్గరలో ఉన్న చర్చి కాంపౌండ్ వాల్ నష్టపోవడం వల్ల చర్చి కాంపౌండ్ వాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, మండల కన్వీనర్ పిల్ల అర్జున్ సారది (చంటిబాబు), సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన దొర, మాజీ జడ్పిటిసి పాలూరి బోసు బాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్,రాజమండ్రి జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు బత్తుల సత్తిబాబు, దాసరి సీతారామకృష్ణ, మండిగ గంగాధర్ , గళ్ళ రాము, ఆచంట రాజు, పోసిన ప్రసాద్, ఎస్ బాబు, గన్నెడ్డి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు

## తంటికొండలో అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







**గోకవరం (మనసులో మాట), మే 30 :**

గోకవరం మండలం తంటికొండ గ్రామంలో శనివారం అర్ధరాత్రి రెండు షాపులు అగ్నికి ఆహుతి కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం బాధితులను పరామర్శించారు. 3 నెలలు క్రితం కొత్తగా నిర్మించిన ఆకుల సత్తిబాబు టిఫెన్ హోటల్, జొన్నల రాజా కిరాణా షాప్ పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. నష్టపోయిన వారికి సహాయం అందిస్తానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హామీ ఇచ్చారు. నష్టపోయిన వారికి ప్రభుత్వపరంగా సహాయం అందించాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. మండల టిడిపి నాయకులు దాసరి సీతారామకృష్ణ రెండు కుటుంబాలకు వేరువేరుగా రూ. 5 వేలు చొప్పున రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, గోకవరం మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, క్లస్టర్ కో ఇన్చార్జ్ బద్దిరెడ్డి బాబి, మలిరెడ్డి సిరి, బద్దిరెడ్డి రవి, గళ్ళ రాము, నాగం వెంకటపతి, జనసేన నాయకులు మిరియాల గాంధీ, టిడిపి మాజీ ఎంపీటీసీ గెడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు